www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 13 ఏప్రిల్ 2024 8 పేజీలు



వైఎస్ఆర్



అన్నమయ్య

ఇంటర్ ఫలితాల్లో

బాలికలదే పైచేయి

- 72 శాతం ఉత్తీర్ణతతో బాలికల జోరు
- 22, 23వ స్థానాల్లో కడప, అన్నమయ్య జిల్లాలు



ఇంటర్ ఫలితాల్లో బాలికలు పైచేయి సాధించారు. 2024 అకడమిక్ ఇయర్‌లో సీనియర్ ఇంటర్‌లో బాలురు 65 శాతం, బాలికలు 72 శాతం ఉత్తీర్ణత వెరసి 69 శాతంతో మెరిశారు. కడప, అన్నమయ్య జిల్లాల ఇంటర్మీడియట్ ఉత్తీర్ణతలో స్వల్ప మెరుగుదల కనిపించింది. రాష్ట్రంలోని 26 జిల్లాల్లో కడప, అన్నమయ్య జిల్లాలు 22, 23వ స్థానాల్లో నిలిచాయి. కడప, అన్నమయ్య జిల్లాలు దాదాపు ఒకే విధమైన ఫలితాలు సాధించడం ఆసక్తిని కలిగిస్తోంది. 2023 అకడమిక్ ఇయర్ ఫలితాల కంటే 10 శాతం ఉత్తీర్ణత పెరుగుదల, ఐదు స్థానాలు ఎగబాకినట్లు కనిపించడం విశేషం. ఇంటర్ ఫలితాల్లో స్వల్ప మెరుగుదల సాధించడంతో కడప, అన్నమయ్య జిల్లా విద్యా శాఖల అధికార యంత్రాంగాలు ప్రశాంతంగా ఊపిరి పీల్చుకున్నాయని చెప్పవచ్చు.

2లో



బ్రహ్మోత్సవాలు, కల్యాణోత్సవం ఏర్పాట్ల సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న టిటిడి ఇఒ ఎ.వి.ధర్మారెడ్డి

22న శ్రీసీతారాముల కల్యాణం

ప్రతిష్టాత్మకంగా కోదండరాముడి బ్రహ్మోత్సవాలు

టిటిడి ఇఒ ఎ.వి.ధర్మారెడ్డి

ప్రజాశక్తి-ఒంటిమిట్ట

శ్రీ కోదండరామాలయంలో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలలో శ్రీ సీతారాముల కల్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని టిటిడి ఇఒ ఎ.వి. ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. వైఎస్ఆర్ కడప జిల్లా కలెక్టర్ విజయరామరాజు, టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఎస్‌పి సిదార్థ కౌశల్‌తో కలిసి శుక్రవారం ఆమర బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పిఎసిలోని సమావేశ హాలులో బ్రహ్మోత్సవాలు, కల్యాణోత్సవ ఏర్పాట్లపై జిల్లా, టిటిడి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఒ మాట్లాడుతూ ఈనెల 22న సాయంత్రం 6.30 నుంచి రాత్రి 8.30 గంటల వరకు నిర్వహించే శ్రీ సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించేందుకు టిటిడి, జిల్లా యంత్రాగంతో సమన్వయం చేసుకుని ముందస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. కల్యాణానికి వచ్చే భక్తులకు అన్నప్రసాదాలు, 2లో...

ప్రయివేట్ నీటి సరఫరా ట్యాంకర్లకు భలే గిరాకీ 6లో

వాలంటీర్లు ఎన్నికల ప్రచారంలో పాల్గొనరాదు 7లో

మతోన్మాద బిజెపిని ఓడించాలి 8లో

ప్రత్యేక హోదాపై పోరాటమేదీ?



వేంపల్లె బస్సుయాత్రలో మాట్లాడుతున్న వైఎస్. షర్మిల

- ఐదో రోజు బస్సుయాత్రలో వైఎస్.షర్మిల
- లింగాలలో షర్మిల పర్యటనలో ఉద్రిక్తత

ప్రజాశక్తి-వేంపల్లె/లింగాల/సింహాద్రిపురం/పులివెందుల టౌన్/రూరల్

సిఎం జగన్‌మోహన్‌రెడ్డి గత ఎన్నికల్లో ప్రత్యేక హోదాపై పోరాటం చేస్తానని చెప్పి రాష్ట్ర ప్రజలను మోసం చేశారని పిసిసి అధ్యక్షులు వైఎస్. షర్మిల పేర్కొన్నారు. ప్రజలు న్యాయాన్ని గెలిపిస్తారాని ఆశీస్తున్నానని తెలిపారు. శుక్రవారం వైఎస్ఆర్ జిల్లా పులి వెందుల నియోజవకర్గంలోని వేంపల్లె, వేముల, లింగాల, సింహాద్రిపురం, పులివెందుల మండలాల్లో ఐదో రోజు ఆమె బస్సుయాత్రను పున:ప్రారంభించారు. షర్మిల పర్యటనను లింగాలలో అడ్డుకునేందుకు వైసిపి శ్రేణులు ప్రయత్నించడంతో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. షర్మిల, సునీత డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. అల్లరి మూకలను పోలీసులు చెదగొట్టారు. బస్సుయాత్ర సందర్భంగా షర్మిల మాట్లాడుతూ అన్యా యాన్ని ఎదురిస్తారాని నమ్మకం నాలో ఉందని చెప్పారు. నేను వైఎస్ఆర్ బిడ్డను చూస్తూ చూస్తూ అన్యాయాన్ని సహించ లేక పోయానని చెప్పారు. నాలుగు రోజులుగా జిల్లాలో పర్యటిస్తుంటే అవినాష్‌రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని, అందుకే మా పర్యటనను అడ్డుకుం టున్నార న్నారు. కాంగ్రెస్ జెండాలను పీకుతున్నారన్నారు. మీరు ఎంతైనా అరు చుకోండి మాకేం అభ్యంతరం లేదని తెలిపారు. అల్లరి చేసే వాళ్ల పులివెం దులకు రండి పూల అంగళ్ల వద్ద పంచాయతీ పెడదామన్నారు. వివేకాను 2లో...



ఒంటిమిట్ట రామాలయంలో ధ్వజస్తంభాన్ని శుభ్రం చేస్తున్న అర్చకులు

ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం 8లో

22న శ్రీసీతారాముల..

(మొదటిపేజీ తరువాయి) తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు, విరివిగా అందేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కౌంటర్లలోను, గ్యాలరీలలో ఉన్న భక్తులకు ప్రసాదాల పంపిణీకి అవసరమైనంత మంది శ్రీవారి సేవకులను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. భద్రత, శానిటేషన్, తాత్కాలిక మరుగుదొడ్లు, తాగునీరు, అన్నప్రసాదాలు, విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ కంట్రోల్, ఆర్‌టిసి రవాణా సౌకర్యం, సూచిక బోర్డులు, కంట్రోల్ రూం, సిసి కెమెరాలు, కళ్యాణోత్సవం సందర్భంగా విద్యుదీకరణ అంశాలు, అగ్నిమాపక వాహనం, వైద్య ఆరోగ్యశాఖ వారిచే వైద్య శిబిరం, హెల్ప్ డెస్క్ ల ఏర్పాటు తదితర అంశాలపై సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ ఏడాది భక్తులకు కావాల్సిన అన్ని రకాల వసతులను శాశ్వత ప్రాతిపదికన నిర్మించినట్లు చెప్పారు. జిల్లా యంత్రాంగం తరపున వివిధ శాఖల అధికారులకు, టిటిడి తరపున ఆయా విభాగాల అధికారులకు బాధ్యతలు అప్పగించామని చెప్పారు. వాటిని సమన్వయంతో పూర్తి చేసి కల్యాణోత్సవాన్ని విజయవంతం చేయడానికి కృషి చేయాలన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 15లోపు శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం ఎపిఎస్ ఆర్‌టిసి ద్వారా అదనపు బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కల్యాణ వేదిక వద్ద గ్యాలరీలు, పటిష్టమైన బారి కేడ్లు, సిసి కెమెరాలు ఏర్పాటు చేయలన్నారు. భక్తుల కోసం వైద్య శిబిరాలు, ప్రథమ చికిత్స కేంద్రాలతో పాటు పారా మెడికల్ సిబ్బంది, మందులు, అంబులెన్సులు, గ్లూకోజ్, ఓఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికా రులను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, కడప మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ చంద్, ఎస్‌విబిసి సిఇఒ షణ్ముఖ కుమార్, టిటిడి సిఇ నాగేశ్వరరావు, డిప్యూటీ ఇఒ నటేష్‌బాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు, టిటిడి అధికారులు పాల్గొన్నారు.

ప్రత్యేక హోదాపై..

(మొదటిపేజీ తరువాయి) ఎవరు హత్య చేశారో తెల్చుకుందామని తెలిపారు. న్యాయం ఒకవైపు.. అధర్మం మరోక వైపు ఎన్నికల్లో పోటీ పడుతున్నట్లు చెప్పారు. ధర్మ పోరాటం ఒకవైపు...డబ్బు, అధికారం మరోక వైపు ఎన్నికల్లో ఉన్నట్లు చెప్పారు. న్యాయం కోసం పోరాడే షర్మిలను గెలిపిస్తారా లేక వివేకాను చంపిన హంతకుడు అవినాష్‌రెడ్డిని గెలిపిస్తరా అని ప్రజలకు ప్రశ్నించారు. ప్రజలు తీర్పు చెప్పే సమయం ఆసన్నమైందని తెలిపారు. ప్రతి ఓటరు హంత కులను ఓడించడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. వివేకా కుమార్తె డాక్టర్ నర్రెడ్డి సునీత మాట్లాడుతూ తప్పు చేసిన వాళ్ళే భయపడతారని తప్పు చేయకుంటే భయం ఎందు కని ప్రశ్నించారు. ధర్మం వైపు షర్మిల నిలబడిందని కాబట్టి ప్రజ లందరూ ధర్మం వైపు నిలబడి ఆమెను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి, డిసిసి అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు, విద్యార్థి విభాగం నాయ కుడు ధ్రువకుమార్‌రెడ్డి, డిసిసి మాజీ అధ్యక్షులు నజీర్ అహ మ్మద్, ప్రొద్దుటూరు కౌన్సిలర్ ఇర్ఫాన్ బాషా, శ్రీనివాసులు రెడ్డి, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కో-ఆర్డినేటర్ రహంతుల్లా, జిల్లా ఉపాధ్యక్షుడు దాదాపీర్, కమలాపురం సిపిఐ అభ్యర్థి గాలి చంద్ర, వేమా నాగరాజా, బాలం సుబ్బరాయుడు, రామకృష్ణ, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

విజయజ్యోతి ఇంటింటి ప్రచారం

గోపవరం : కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎన్‌డి, విజయజ్యోతి గురువారం మండలంలోని బ్రాహ్మణపల్లి, రెడ్డివారిపల్లె, ఎస్ రామాపురం, నిరుద్దుల పల్లె, రేకలకుంట, సంగ్రపల్లె, బుచ్చన పల్లె, రచాయిపేట,గోపవరం , శ్రీనివాసపురం, గ్రామాలలో ఇంటింటి ప్రచారం చేశారు. ఒక్క సారి అవాకాశం ఇవ్వాలని షర్మిలను ఒక్క సారి గెలిపించాలని, గ్రామాలలో కాంగ్రెస్ పార్టీకి ఆదరణ బాగుందని పేర్కొన్నారు. ఇంతటి ఆదరణ చూపుతున్న ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మేనిఫెస్టోలో చెప్పిన సంక్షేమ పథకాలను అర్హత కల్గిన ప్రతి ఒక్కరికి అందేలా చూస్తామని చెప్పారు. పేద, బడుగు, మధ్యతరగతి కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుకు ఓటు వేయాలని ఆమె కోరారు. కార్య క్రమంలో బద్వేల్ మున్సిపాలిటీ అధ్యక్షులు అచ్యుత రాజు, యువత అధ్యకులు మహబూబ్ బాషా, గోపవరం నాయకులు సాంబయ్య, కదిరయ్య ,శేఖర్‌రెడ్డి, డేవిడ్, పగడాల నరసింహా, జక్కరయ్య, సుధాకర్ రెడ్డి, చిన్న రామిరెడ్డి, మనోహర్ బాబు, వెంకట రామిరెడ్డి, రాజారెడ్డి, మద్దిలేటి, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలికలదే పైచేయి!

ప్రజాశక్తి - కడప ప్రతినిధి/రాయచోటి

ఇంటర్ ఫలితాల్లో స్వల్ప మెరుగుదల కనిపించింది. కడప, అన్నమయ్య జిల్లాలు సీనియర్ ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రంలోని 26 జిల్లాల్లో 22వ స్థానంలో నిలిచాయి. కొన్నేళ్లుగా రాష్ట్రంలో అట్టడుగు జిల్లాల నుంచి ఒకటి, రెండు స్థానాల్లో నిలుస్తుండడం తెలిసిందే. ఈ ఏడాది 10 శాతం ఫలితాల వృద్ధితోపాటు ఐదు ర్యాంకులను మెరుగుపరుచుకుని 22వ స్థానంలో నిలిచాయి. కడప జిల్లాలోని 36 మండలాల పరిధిలో 152 ఇంటర్మీడియట్ కళాశాల్లోని 26,601 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. 2023-24 అకడమిక్ ఇయర్‌లో నిర్వహించిన సీనియర్ ఇంటర్ పరీక్షలకు 12,131 మంది హాజరు కాగా 8,375 మంది ఉత్తీర్ణత సాధించారు. ఈలెక్కన 69 శాతం ఫలితాలు సాధించారు. ఫస్ట్ ఇయర్‌లో 14,470 మంది పరీక్షలకు హాజరు కాగా 7,954 మంది ఉత్తీర్ణత సాధించారు. ఈ లెక్కన 55 శాతం ఉత్తీర్ణత శాతంతో కూడిన ఫలితాలు సాధించడం విశేషం. అన్నమయ్య జిల్లా సీనియర్ ఇంటర్‌లో 10,953 మందికిగానూ 10,384 మంది పరీక్షలకు హాజరు కాగా, 7,153 మంది ఉత్తీర్ణత సాధించారు. ఈలెక్కన ఒకేషనల్‌తో కలిపి లెక్కిస్తే 70 శాతం ఫలితాలు సాధించడం గమనార్హం. జూనియర్ ఇంటర్‌లో 13,524 మంది విద్యార్థులకుగానూ 12,978 మంది పరీక్షలకు హాజరు కాగా, 6,886 మంది ఉత్తీర్ణత సాధించారు. ఈలెక్కన 53 శాతం ఫలితాలు సాధించడం గమనార్హం. ఈ ఏడాది ఇంటర్మీడియట్ రాష్ట్ర విద్యాశాఖ చేపట్టిన విజయీభవ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో ఆచరణలో పెట్టడం, ఏటికేడు ఇంటర్ ఫలితాలు కొడిగడుతున్న నేపథ్యంలో తీసుకున్న పర్యవేక్షణ, ఇతర జాగ్రత్తల కారణంగా ఇంటర్ ఫలితాల్లో స్వల్ప మెరుగుదల కనిపించింది.

జీవితానికి గురువే దారి దీపం

- ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి

ప్రజాశక్తి- కడప అర్బన్



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మల్లికార్జున రెడ్డి

తల్లిదండ్రుల తర్వాత జీవితాన్ని అజ్ఞానాంధకారం నుంచి వెలుగు వైపు నడిపించడానికి గురువు దారి దీపంలా సహాయపడతాడని వైఎస్ ఆర్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి పేర్కొన్నారు. రాజీవ్ కల్చరల్ క్లబ్‌లో శు క్రవారం మోతుకూరు పుల్లయ్య రచించిన తరుణోపాయం పుస్తకావిష్కరణ నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుల్లయ్య తన గ్రంథంలో తల్లిదండ్రుల గొప్పదనం, గురువుల ప్రాధాన్యం, ఉత్తమ జీవితానికి కావా లసిన విధి విధానాలు తదితర అంశాలను ఉన్నతంగా చిత్రీకరించారన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కె.వి. రమణారెడ్డి మాట్లాడుతూ తరుణోపాయం లాంటి ఉత్తమ గ్రంథాలు ఆధ్యాత్మిక జీవితానికి ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. విశిష్ట అతిథిగా విశ్రాంత అధ్యాపకులు డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి మాట్లా డుతూ పుల్లయ్య తన గ్రంథంలో సుదీ ర్ఘమైన వేదాంత విషయాలు చర్చిం చారని, సందర్భానుసారంగా సంస్కృత శ్లోకాలు, వేమన పద్యాలను పొందు పరి చారని చెప్పారు. గౌరవ అతిథి మద్దం శెట్టి ఓబయ్య తరుణోపాయంలో ఆత్మ తత్వాన్ని, ధ్యానం విశిష్టతను సామా న్యులకు అర్థమయ్యేటట్లు చెప్పా రన్నారు. ఆత్మీయ అతిథి డాక్టర్ పాలెం వేణు గోపాల్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక రంగంలో ఉండే వారికి ఈ పుస్తకం చాలా ఉపయోగకరం అన్నారు. రచయితల సంఘం ఆధ్వర్యంలో మోతుకూరు పుల్ల య్యను ఘనంగా సన్మానించారు. అనం తరం పుల్లయ్య స్పందిస్తూ తన తల్లిదం డ్రులు, గురువుల ప్రోత్సాహంతో మన సుకు తట్టిన అంశాలనే పుస్తకంగా రాశా నన్నారు. కార్యక్రమంలో మండల మురళి, టి.గంగయ్య,బాల ఓబులయ్య, జ్యోతి జార్జి పాల్గొన్నారు.

రేపు ప్రయివేట్ విద్యా సంస్థల జెఎసి సమావేశం

- రాష్ట్ర కన్వీనర్ మదనమోహన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మదన్‌మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రయివేట్ విద్యా సంస్థల ఉమ్మడి జిల్లా సమావేశం ఈ నెల 14న నిర్వహిస్తున్నట్లు జెఎసి రాష్ట్ర కన్వీనర్ మదనమోహన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఉదయం 10 గంటలకు మద్రాస్ రోడ్డులోని కృష్ణా కల్యాణమండపంలో సమావేశం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. కెజి టూ పిజి ప్రయివేట్ విద్యా సంస్థల కరస్పాండెంట్లు, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు హాజరు కావాలని కోరారు. ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న విద్యా దీవెన, వసతి దీవెన, అమ్మఒడి మొత్తాలు తల్లుల అకౌంట్‌లో కాకుండా పాఠశాల, కళాశాలలో అకౌంట్‌లో వేయాలని కోరారు. ఫీజులు చెల్లించని కారణంగా ఎంతో మంది డ్రాపౌట్స్ అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పది సంవత్సరాల రెన్యువల్‌ను 3 సంవత్స రాలకు కుదించడం, మళ్లీ 8 సంవత్సరాలకు చేయడం దారుణమని పేర్కొన్నారు. శాశ్వత గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎపి ప్రయివేట్ స్కూల్స్ జెఎసి చైర్మన్ జోగిరామిరెడ్డి మాట్లాడుతూ విద్యాసంస్థలను అణగ దొక్కే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఎన్నో విద్యాసంస్థలు మూత పడ్డాయని వాపోయారు. కేవలం వంద ఓట్లు ఉండేవారికి కలిసే రాజకీయ నాయకులు దాదాపు 50 లక్షల ఓట్లు ఉండే ప్రయివేట్ యాజమాన్యాలను పట్టించు కోకపోవడం సమంజసం కాదని పేర్కొన్నారు. అన్ ఎయిడెట్ ప్రయివేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివా సులురెడ్డి మాట్లాడుతూ పాఠశాలల నుంచి కళాశాలల వరకు అనేక సమస్యలను యాజమాన్యం ఎదుర్కొ ంటుందని చెప్పారు. వీటిపై చర్చించడానికి ఉమ్మడి జిల్లా సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు.

ముస్లిములకు అన్యాయం జరగదు : టిడిపి

కడప అర్బన్ : చంద్రబాబు నాయుడు గొంతులో ప్రాణం ఉన్నంత వరకు ముస్లిములకు అన్యాయము జరగదని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్ అన్నారు. శుక్రవారం పాత బస్టాండ్‌లోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపిని సాకు చూపించి ముస్లిములను చంద్రబాబు నాయుడుకు దూరం చేయాలని వైసిపి ప్రభు త్వం కాయుక్తులు పన్ని మత విద్వేషాలకు పాల్పడుతున్నారని తెలిపారు. టిడిపి, బిజెపి రాజకీయ పొత్తు మాత్రమే, సిద్ధాంత పొత్తు కాదని పేర్కొన్నారు. ఈ పొత్తు రాష్ట్ర ప్రయో జనాలకు కోసం మాత్రమేనన్నారు. 4శాతం ముస్లిం రిజర్వేషన్ కోసం ఉన్నత న్యాయ స్థానాల్లో కోట్లు వెచ్చించి ముస్లిం పక్షాన న్యాయం పోరాటం చేసేది తెలుగుదేశం పార్టీ, చంద్రబాబునాయుడు అన్నారు. ముస్లిమ లకుపెద్ద ఎత్తున సంక్షేమం, గుర్తింపు, భద్రత టిడిపితోనే సాధ్యమైందన్నారు. వైసిపి ప్రభుత్వం ఏమీ చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. బహిరంగంగా రాష్ట్ర ప్రయోజనాలు కోసం బిజెపితో పొత్తు పెట్టుకున్నామని చెప్పారు. వైసిపి మాదిరిగా 5 సంవత్సరాల నుంచి ఇప్పటి దాకా బిజెపితో లోపయకారం ఒప్పందంతో ఉండి తెర వెనుక రాజకీయాలు చేయలేదని పేర్కొన్నారు. ముస్లిములకు న్యాయం జరగాలంటే చంద్రబాబు నాయుడు వల్లే సాధ్యమని చెప్పారు.

మంటపంపల్లి దర్గాలో అన్నదానం

ఒంటిమిట్ట : చింతకొమ్మదిన్నె మండలానికి చెందిన ఓబులేసు ఆధ్వర్యంలో ఒంటిమిట్ట మండలం మంటపంపల్లె దర్గా వద్ద శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల్లో కల్లా అన్నదానం గొప్పదని అన్నారు. ఏ మతం వారికైనా ఆకలి అనేది ఒకటేనని ఆకలి తీర్చడంలోనే గొప్ప ఆనందం ఉందని తెలిపారు. కార్యక్రమంలో మంటపంపల్లి ఎంపిటిసి బాషా, సర్పంచులు, నాయకులు, బంధువులు, మిత్రులు వచ్చారు

ప్రతి గ్రామంలోనూ అంబేద్కర్ ఉత్సవాలు నిర్వహించాలి

గోపవరం : భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని ఈ నెల 14న ప్రతి గ్రామంలో అధికారకంగా నిర్వహించాలని బద్వేలు దళిత సంఘం నాయకులు కోరారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పూలే, అంబేద్కర్ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి ముండ్లపాటి పిచ్చయ్య మాట్లాడుతూ అంబ ద్కర్ జయంతి ఉత్సవాలను కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ నిర్వహించుకోవాలని చెప్పారు. జమీందారులకు పన్ను కట్టే వాళ్లకు, డిగ్రీ చదువుకున్న వాళ్లకు మాత్రమే ఓటు హక్కు కావాలని అప్పట్లో రాజకీయ నాయ కులు అంటే దానికి అంబేద్కర్ వ్యతిరేకంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండాలని చెప్పి పట్టుబట్టి రాజ్యాంగంలో పొందుపరిచారని చెప్పారు. ప్రస్తుతం సర్పంచులుగా, ఎంపిటిసిలు, జడ్‌పి టిసిలు, ఎమ్మెల్యేలు, ఎంపీలుగా, మంత్రు లుగా, ముఖ్యమంత్రులుగా ఉన్నారంటే అది అంబేద్కర్ కృషేనని పేర్కొన్నారు. ఆయన కల్పించిన ఓటు హక్కు వినియోగించుకొని పాలకులు అవుతారో, ఓటు హక్కును అమ్ముకొని బానిసలు అవుతామో మనమే తెలుసుకోవాల్సిన పరిస్థితి ఆసన్నమైందని తెలిపారు. ఓటును నిర్భయంగా, స్వేచ్ఛగా మీకు నచ్చిన వారికి ఓటు హక్కును వినియో గించుకొని, ఈ దేశ అభివృద్ధికి పాటుపడాలని చెప్పారు. కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పడిగ వెంకటరమణ, పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి జిల్లా నాయకులు బత్తల కూరి కేశవయ్య, పెద్ద మల్లయ్య పాల్గొన్నారు.



మజ్జిగ పంపిణీ చేస్తున్న విద్యాసాగర్‌రెడ్డి

వీరబల్లిలో చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-వీరబల్లి

మండలంలోని బస్టాండ్ ఆవరణలో వైసిపి యువనాయకుడు విజయసాగర్‌రెడ్డి, ఎంపిపి రాజేంద్ర నాథ్‌రెడ్డి, మాజీ ఎంపిపి విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. చలివేంద్రాన్ని వైసిపి యువనాయకుడు విజయసాగర్‌రెడ్డి, ఎంపిపి రాజేంద్ర నాథ్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకుని ఈ చలి వేంద్రం ప్రజలకు, ప్రయా ణికులకు, ఆటో వాళ్లకి, దాహార్తిని తీరుస్తుందని అన్నారు. చలివేంద్రం ఏర్పాటు చేసిన వారిని అభినందించారు. అనంతరం అక్కడికి వచ్చిన వారందరికీ మజ్జిగను పం పిణీ చేశారు. కార్యక్రమంలో వీరబల్లి మండల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

నూతన ప్రిన్సిపల్‌గా కె.శ్రీధర్ రెడ్డి

ప్రజాశక్తి-నిమ్మనపల్లి



బాధ్యతలు చేపట్టిననూతన ప్రిన్సిపల్ శ్రీధర్‌రెడ్డి

మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన ప్రిన్సిపల్‌గా కె.శ్రీధర్ రెడ్డి బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ తిరుపతి జిల్లా వడ మాలపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫిజిక్స్ లెక్చరర్‌గా పనిచేస్తూ పదోన్నతి పై నిమ్మనపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇటీవల బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు. వీరికి కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ రాధాకృష్ణ, కళాశాల అధ్యాపకులు స్వాగతం పలికి కళాశాల స్థితిగతులను వివరించారు. శుక్రవారం వెలువడిన ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సం వత్సర ఫలితాల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని, మండల టాపర్‌గా ఎంపిసి ద్వితీయ సంవ త్సరం విద్యార్థి సి.సమీరా 952 మార్కులు సాధించడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ కళాశాలలో ఉత్తమ అధ్యాపకులు ఉన్నారని, విద్యార్థులకు అర్థవంతంగా బోధిస్తూ వారి ఉన్నత భవిష్యత్తుకు పునాదులు వేస్తున్నారని తెలిపారు. పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ, పరీక్షలు తప్పిన విద్యార్థులకు అధైర్య పడవద్దని, వచ్చే సప్లమెంటరీ పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణులు అయ్యేందుకు కృషి చేయాలని వారికి సూచించారు.

టిడిపి నుంచి వైసిపిలోకి చేరికలు

-ఆహ్వానించిన ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి

ప్రజాశక్తి-బి.కొత్తకోట

ముఖ్యమంత్రి వై.ఎస్.జగమోహన్‌రెడ్డి పాలన పట్ల ప్రజలతోపాటు ప్రతిపక్ష పార్టీల నాయకులు ఆకర్షిలవుతున్నారని ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం వైసిపి మండల అధ్యక్షులు కోళ్ల వాసుదేవ రెడ్డి,ఉప సర్పంచ్ విశ్వనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో కురబలకోట మండలం, చింత మాకులపల్లి గ్రామం, పుల్లగూరవాం డ్లపల్లి బొగ్గల చంద్రతో మరి కొందరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి సమక్షంలో టిడిపి నుంచి వైసిపిలోకి చేరారు. వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం జగన్ సంక్షేమ పాలనతో అన్నివర్గాల ప్రజలకు న్యాయం జరిగిందని అన్నారు. కులమత రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైసిపి ప్రభుత్వానిదేనని అన్నారు. సంక్షేమ పాలన కోసం మరోసారి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతిపక్షాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. కూటమి ఎన్ని ఎత్తుగడలు వేసినా మరోసారి రాష్ట్రంలో వైసిపి ప్రభంజనం సృష్టిస్తుందని చెప్పారు. అనంతరం పార్టీలో చేరిన పలువురు మాట్లాడుతూ వైసిపి పాలనలో ప్రజలంతా సంతోషంగా జీవిస్తున్నారని, సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి అందిస్తున్నారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ద్వారకనాథ్‌రెడ్డి విజయానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు.

దోపిడీ చేయడానికే బిజెపితో పొత్తు : 'కొరముట్ల'

ప్రజాశక్తి-పుల్లంపేట



ఇంటింటి ప్రచారంలో కొరముట్ల శ్రీనివాసులు, వైసిపి నాయకులు

రాష్ట్రాన్ని దోపిడి చేయడాని టిడిపి,జనసేన పార్టీలు బిజెపితో పొత్తు పెట్టుకున్నాయని ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. మండల పరిధిలోని రాళ్లచెరువుపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారానికి శుక్రవారం శ్రీకారం చుట్టారు. గ్రామ సర్పంచ్ పాపిరెడ్డి, మండల కన్వీనర్ వత్తలూరు సాయికిషోర్‌రెడ్డి, ఎల్లాయపల్లి సర్పంచ్ జరుగు నారాయణరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి మళ్లీ వైసిపిని గెలిపించాలని కోరారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఓటు అడిగే హక్కు వైసిపికే ఉందని అన్నారు. కుల,మత, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలు చేసిన ఘనత వైసిపి ప్రభుత్వానిదేనని అన్నారు. 2014 నుంచి 2019 సమయంలో టిడిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఏమి లేవన్నారు. నియోజవర్గంలో కొన్నిచోట్ల అభివృద్ధి పనులు ఉన్నాయని వాటిని మరల రెండోసారి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పూర్తి చేస్తామని హామీనిచ్చారు. నియోజవర్గంలో టిడిపి నాయకులు ఏం అభివృద్ధి పనులు చేశారో చెప్పాలని ధ్వజమెత్తారు. అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు చేసిన ప్రభుత్వాన్ని వద్దనుకుంటే ప్రజలే నష్టపోతారని అన్నారు. అధికారం కోసం టిడిపి నాయకులు అడ్డదారులు తొక్కుతున్నారని విమర్శించారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అంటే వ్యవసాయ రైతులకు జ్వరం వస్తుందని, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అంటే రైతులకు ముఖంలో ఆనందాలు వెదజల్లుతున్నాయని తెలిపారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే రైతుల ఆత్మహత్యలు పెరిగి, కరువుతో రాష్ట్ర ప్రజలు అల్లాడటం తప్ప ఇంకేమీ ఉండదని అన్నారు.రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో అసెంబ్లీ అభ్యర్థిగా తనను, రాజంపేట పార్లమెంటు అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎపి టూరిజం డైరెక్టర్ సాయి కిషోర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ సుకుమార్‌రెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ హేమనవర్మ, వైసిపి రాష్ట్ర ప్రచార కార్యదర్శి నాగేంద్ర, గుంతకల్ రైల్వే బోర్డు మెంబర్ తల్లెం భరత్ కుమార్‌రెడ్డి, కొర్లకుంట ఉపసర్పంచ్ మూక్కా రూపేష్‌రెడ్డి, కొమ్మూరు సుబ్బారెడ్డి, పసుపులేటి సుబ్బరాయుడు, వెంకటనర్సారెడ్డి, నారాయణరెడ్డి, పాపిరెడ్డి, సిద్దయ్య, కృష్ణారెడ్డి, ఈశ్వరయ్య, రమేష్‌కుమార్‌రెడ్డి, శివారెడ్డి, జయరాంరెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధికి పట్టం కట్టండి :'గడికోట'

ప్రజాశక్తి-గాలివీడు

వైసిపి చేసిన అభివృద్ధికి ప్రజలు పట్టం కట్టాలని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. మండలం లోని కొర్లకుంట, తలముడిపి, బోరెడ్డిగారిపల్లెలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ పాలనలో సంక్షేమ విప్లవం కొనగిందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా, మిథున్‌రెడ్డిని ఎంపీగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు గడికోట సుదీప్‌రెడ్డి, మండల కన్వీనర్ మిట్టపల్లి యదుభూషణ్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆవుల నాగభూషణ్‌రెడ్డి, మండల మైనార్టీ నాయకులు ఖాదర్ మోద్దీన్, మాజీ ఎంపిపి బండి చిన్నరెడ్డి, ఎంపిటిసి గడ్డం చంద్ర ప్రకాష్ రెడ్డి, సర్పంచ్‌లు ఉమాపతి రెడ్డి, మద్దిరాల జ్యోతి, నారాయణ, కామసాని కేశవ రెడ్డి పాల్గొన్నారు.

నడిమిచర్లలో వైసిపి ప్రచారం..

కలకడ: మండలంలోని నడిమిచెర్ల పంచాయతీలోని కొత్తపల్లి నడిమిచెర్ల, అగ్రహారం గ్రామాలలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సోదరుడు మాజీ జడ్‌పిటిసి సభ్యులు శివానందరెడ్డి గడపగడపకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో వైసిపిని గెలిపించాలని కోరాఉ. కార్యక్రమంలో ఎంపిపి శ్రీదేవి రవికుమార్, పార్టీ అధ్యక్షులు కమలాకర్ రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు వెంకటరమణారెడ్డి, ఆర్‌బికె చైర్మన్ హరినాథ్ రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ మోహన్‌రాజా, ఎంపిటిసి క్రిష్ణ రెడ్డి, సర్పంచ్ నల్లమ్మ , మండల ప్రత్యేక ఆహ్వానితులు జీవి కిషోర్, వైసిపి నాయకులు నరసింహారెడ్డి, బాబు రెడ్డి పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులను గెలిపించండి : 'సుగవాసి'

ప్రజాశక్తి - నందలూరు

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి, జనసేన కూటమి అభ్యర్థులను గెలిపించాలని రాజంపేట అసెంబ్లీ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం కోరారు. శుక్రవారం రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు ఎల్లటూరి శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో కుమ్మరపల్లె గ్రామంలో ఏర్పాటుచేసిన విందుకు మాజీ సిఎం కిరణ్‌కుమార్‌రెడ్డి, ఉమ్మడి కూటమి నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి శూన్య మైపోయిందని, జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అరాచక పాలనను ప్రజలు బాగా గుర్తించారని అన్నారు. ప్రజలే తమ ఓటుతో గట్టిగా బుద్ధి చెబుతారని అన్నారు. కార్యక్రమంలో ఎన్‌డిఎ నాయకులు జగన్మోహన్‌రాజు, ఎద్దుల సుబ్బరాయుడు, పోలి సుబ్బారెడ్డి నాగోతు రమేష్‌నాయుడు, ఎద్దల విజయసాగర్, శివరామరాజు, సమ్మెట శివప్రసాద్ పాల్గొన్నారు.

అభివృద్ధికి అవకాశమివ్వండి :'దాసిరిపల్లి'

ప్రజాశక్తి-పెద్దమండ్యం

ఒక అవకాశం ఇచ్చి తంబళ్లపల్లి ఎమ్మెల్యే గా గెలిపిస్తే నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా, వ్యవసాయపరంగా, అన్నిరంగంలో అభివృద్ధి చూపిస్తానని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి దాసిరిపల్లి జయచంద్రారెడ్డి పేర్కొన్నారు, శుక్రవారం మండలంలోని వెలిగాళ్ళు పంచాయతీని నిర్వహించిన జయహో బిసి సమావేశములో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం లో పారిశ్రామంగా ఏర్పాటు చేసి, నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తారని, హెచ్ ఎన్ఎస్ఎస్ కాలవ ద్వారా చెరువులకు, కుంటలకునీరు వచ్చే ఏర్పాటు చేస్తానన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత సిలకు చట్టం తేవడం జరుగుతుందని, 50 సంవత్స రాలునిం డిన అర్హులైన బిసిలకు పింఛన్ సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. బిసిల సంక్షేమానికి టిడిపి అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు కార్యక్రమంలో శంకర్ రెడ్డి, మండల నాయకుడు బుసిరెడ్డి నాగే శ్వరరెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు సిద్ధవరంప్రసాద్ గ్రామ అధ్యక్షుడు అడపా రామంజులు, కార్యదర్శి ఖలేష, టిడిపి కార్య కర్తలు సాంబా, మోహన, ప్రభాకర్‌రెడ్డి, రామంజులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి :'చింతల'

ప్రజాశక్తి-కలికిరి

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక మండల కేంద్రంలోని మర్రికుంట పల్లి, గుట్టపాలెం గ్రామ పంచాయతీల్లో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు ఎన్నికలలో ఓటింగ్ వేయించడంలో, గెలిపించడంలో, ఓటు వేయడంలో కార్యకర్తలు ప్రధాన పాత్ర పోషించాలని అన్నారు. ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేసి ప్రతి పంచాయతీ లోనూ గతంలో కన్నా ప్రతి బూత్‌లో లోన మెజారిటీ పెంచాలని కోరారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో చేపట్టిన వార్డు, గ్రామ వాలంటీర్ వ్యవస్థతో సంక్షేమ పథకాలు ప్రతి గడకు అందాయని అన్నారు. ఎప్పుడో ఒకసారి వచ్చి ఎన్నికలకు ముఖం చూపించి తిరిగి వెళ్లే వారిని నమ్ముకోవద్దని, ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. చేసినటువంటి మేలును ప్రతి ఒక్క పథకాన్ని ప్రతి ఇంటికి వెళ్లి వివరించి ఎంపీ మిథున్ రెడ్డిని, ఎమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డిని గెలుపునకు కృషి చేయాలని కోరారు. రాష్ట్ర మైనార్టీ కార్పోరేషన్ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్, మాజీ మార్క్ ఫేడ్ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి ప్రజలను ఉద్దేశించి కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎపిఎండిసి డైరెక్టర్ హరీష్ రెడ్డి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆగాముద్దీన్, ఎంపిపి వేంపల్లె నూర్జహాన్, జడ్‌పిటిసి పద్మజా లోకవర్ధన్, మండల కన్వీనర్ చింతల రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చింతల రామచంద్రారెడ్డి

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-కలకడ

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలైన సంఘటన గురువారం రాత్రి జరిగింది. మండలంలోని బాలయ్యగారిపల్లి పంచాయతీ వద్ద చిత్తూరు-కర్నూలు జాతీయ రహదారిపై ఎదురెదురుగా వస్తున్న ఆటో, టాటాఎసి వాహనం ఢీకొన్న ఘటనలో ఇరువురికి గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. మండల కేంద్రమైన కలకడ రాజీవ్ నగర్ కాలనీకి చెందిన సాదిక్‌అలీ, అన్వర్‌బాషాలు ఆటోలో వస్తు ఎదురుగా వస్తున్న ఎర్రయ్యగారిపల్లి ఎస్‌టి కాలనీ చెందిన ప్రసాద్ తన టాటా ఎసి వాహనంలో వస్తు చిత్తూరు-కర్నూలు జాతీయ రహదారిపై రెండు వాహనాలు ఢీకొన్నట్లు తెలిపారు.ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న సాధిక్‌అలీకి తలకు బలమైన గాయంకాగా, అన్వర్‌బాషా కుడి కంటి కను బొమ్మ పై బలమైన రక్త గాయం కావడంతో ఇద్దరిని 108 వాహనంలో పీలేరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు 108 సిబ్బంది తెలిపారు.

20 మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి-కలకడ

మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకుని వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ రామకృష్ణారెడ్డి తెలిపారు.మండలంలోని బాలయ్యగారిపల్లి పంచాయతీ ఎర్రయ్యగారిపల్లి సమీపంలోని ఝరికోనకి వెళ్లే ఆర్చ్ వద్ద సంబేపల్లి మండలం శెట్టిపల్లి పంచాయతీకి చెందిన రఘునాథ వద్ద 20 క్వార్టర్ మద్యం బాటిళ్లు ఉన్నట్లు గుర్తించి అతనిని అదుపులోకి తీసుకొని రూ.2800 విలువ చేసే మద్యం బాటిళ్లను స్వాధీనంచేసు కొని అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. ఈ దాడులలో హెడ్ కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుల్ కరుణాకర్ పాల్గొన్నట్లు తెలిపారు.

ఉరి వేసుకొని యువకుడి మృతి

ప్రజాశక్తి-గాలివీడు

గోరాన్ చెరువు పంచాయతీ గేటు కాడపల్లి వద్ద శుక్రవారం ఉదయం యర్ర నాగు సందీప్‌రెడ్డి(24) ఫ్యాన్‌కు ఉరివేసుకొని మృతి చెందినట్లు ఎస్ఐ వెంకటప్రసాద్ తెలిపారు. మృతుడు హైదరాబాదులోని పారామెడికల్ ఏజన్సీలో ఉద్యోగం చేస్తున్నాడని, మృతుడికి తండ్రి ప్రతాపరెడ్డి, తల్లి, చెల్లెలు ఉన్నారని తెలి పారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం లక్కిడిపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

వాలంటీర్ల రాజీనామాలు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

మండలంలోని, బడికాయలపల్లి, బీరంగి, బయప్పగారిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని 54 మంది గ్రామవాలంటీర్లు మూకుమ్మడిగా రాజీనామాలు చేశారు. శుక్రవారం తమ రాజీనామా పత్రాలను ఎంపిడిఒ ఆఫీస్ అకౌంట్ ఆఫీసర్ థామస్‌కు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్‌రెడ్డి తరపున రాబోయే ఎన్నికల్లో కష్టపడి పనిచేసి మళ్లీ వైసిపి అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. మరల వైసిపి ప్రభుత్వం తరపున ప్రజలకు సేవ చేయడానికి ముందుంటామని తెలిపారు. పజలకు తాము అందించే సేవలను ఎవరు అడ్డుకోలేరని వారు తెలిపారు. **ఖాజీపేట:** ఖాజీపేట గ్రామ సచివాలయము-2 పరిధిలో ఐదు మంది వాలంటీర్లు, మిడుతూరు గ్రామ పంచాయతీ సచివాలయం నుంచి 9 మంది వాలంటీర్లు తమ విధులకు రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను ఎంపిడిఒ సుమిత్రమ్మకు అందించారు. ప్రజలకు సేవలం దించనప్పుడు వాలంటరీ ఉద్యోగం ఎందుకని తమ విధులకు స్వచ్ఛందంగా రాజీనామా చేస్తున్నామని వారు పేర్కొన్నారు. **మైదుకూరు:** పట్టణంలోని 5వ వార్డు సచివాలయంలో పనిచేస్తున్న వాలంటీర్లు రాజీనామా చేశారు. 5వ సచివాలయంలోని 8వ, 9వ వార్డులలో పనిచేస్తున్న 14 మంది వార్డు వాలంటీర్లు మూకుమ్మడిగా రాజీనామా పత్రాన్ని మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియాకు సమర్పించారు.




ముష్కిరా(సిఇసి)929 కె.నందిని(బైపిసి)896

'ఆర్ఆర్' కళాశాల విద్యార్థుల విజయకేతనం

ప్రజాశక్తి-గాలివీడు

ఇంటర్ పరీక్షా ఫలితాల్లో మొదటి సంవత్సరం 76 మంది పరీక్షకు హాజరుకాగా 26 మంది ఉత్తీర్ణులైనట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ జయచంద్రరెడ్డి పేర్కొన్నారు. మొదటి సంవత్సరంలో జె.హర్షిత(సిఇసి)450, పి.ఉష్రీన(ఎంపిసి) 444 మార్కులు ఎస్.ప్రణీత(సిఇసి)389 మార్కులు సాధిం చారని అన్నారు. ద్వితీయ సంవత్సరంలో 56 మంది పరీక్ష హాజరుకాగా అందులో 35 మంది విజయం సాధించారని అన్నారు. వీరిలో షేక్ ముష్కిరా(సిఇసి)929, కె.నందిని(బైపిసి)896, పి.చరిత(బైపిసి)846 మార్కులు సాధించారని చెప్పారు. ద్వితీయ సంవ త్సరంలో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని తెలిపారు.



విద్యార్థికి తీపి తినిపిస్తున్న గురుప్రసాద్

'జ్ఞానాంబిక' విద్యార్థుల విజయదుందుభి

ప్రజాశక్తి-మదనపల్లి

ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో స్థానిక ప్రశాంత్‌నగర్ లోని శ్రీ జ్ఞానాంబిక జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి రాష్ట్రవ్యాప్తంగా విజయ దుందుభి మోగించారని కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ రాటకొండ గురుప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలకరులతో మాట్లాడుతూ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో ఎంపిసిలో సి.వాణి 987 మార్పులు సాధించి రాష్ట్రస్థాయిలో నిలిచిందన్నారు. ఎం.కవిత 968 మార్కులు సాధించారు అన్నారు. బైపిసిలో బి.మేఘన. కె. అర్ఫాకానం 973 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో నిలిచారని అన్నారు. ఎంఇసి లో రమ్య ప్రియ887 మార్కులు, సిఇసిలో హిఫ్సా సాదియా 939, సుహేయల్ 931 మార్కులు సాధించారన్నారు. జూనియర్ ఇంటర్‌లో ఎంపిసిలో నజియా 463 మార్కులు, బిందు, రెడ్డిసాయిదర్శన్‌లు 461మార్కులు సాధించారన్నారు. బైపిసిలో ఎస్.నజియా 426 మార్కులు, షహీన 423మార్కులు సాధించినట్లు తెలిపారు. ఎంఇసిలో లక్ష్మీనసింహ 488మార్కులు, ఆమని 485 మార్కులు సాధించారన్నారు. సిఇసిలో ఎస్. వైష్ణవి 490 మార్కులు సాధించారన్నారు.

ఉపాధ్యాయుడికి సన్మానం

నిమ్మనపల్లె : నిమ్మనపల్లె జడ్పీ హైస్కూల్ (తెలుగు)లో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు రాజేంద్రకుమార్‌ను హెచ్ఎం అంజద్అలీఖాన్, ఉపాధ్యాయ బృందంతో కలిసి శుక్రవారం సన్మానించారు. దూరదర్శన్‌లో పిఎంఇ విద్య కార్యక్రమంలో భాగంగా ఈనెల 11న ఉపాధ్యాయుడు రాజేంద్ర కుమార్ 'పరీక్ష లలో ఆత్రుతను ఎలా తగ్గించుకోవాలి' అనే అంశం పై విద్యార్థులకు ఉపన్యాసం ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఎంపికై ప్రతిభచూపి, పాఠశాలకు గుర్తింపు తీసుకురావడంతో రాజేంద్రకుమార్‌ను పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది ఆయనను ఘనంగా సత్కరించారు.

సత్తా చాటిన ప్రభుత్వ కళాశాల విద్యార్థులు



సి.సమీరా(ఎంపిసి)952



బి.సంజన(బైపిసి) 884



సి.కీర్తి భాయ్(ఎంపిసి) 935

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

ఇంటర్ ఫలితాల్లో మండల పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, రెడ్డివారిపల్లె ఆదర్శపాఠశాల, ముష్టూరు కస్తూ ర్బా విద్యాలయం విద్యార్థులు సత్తా చాటారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి తమ ప్రతిభను చాటుకున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ కె.శ్రీధర్, కెఎస్ఎన్.మూర్తి, ముని వెంకటమ్మ తెలిపారు. నిమ్మనపల్లె ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని కొండయ్యగారిపల్లె పంచాయతీ వెంకోజిగారి పల్లెకు చెందిన బావాసాహెబ్ కుమార్తె సి.సమీరా(ఎంపిసి) ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 952 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచారు. రెడ్డివారిపల్లె మోడల్ స్కూల్ విద్యార్థిని, అగ్రహారం పంచాయతీ బండమీద పల్లెకు చెందిన బి.సుధాకర కుమార్తె బి.సంజన(బైపిసి)లో ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 884 మార్కులతో మండలంలో మొదటి స్థానంలో నిలిచినట్లు పేర్కొన్నారు. ఎంపిసిలో 935 మార్కులతో దిగువపల్లెకు చెందిన గోపి సింగ్ కుమార్తె సి.కీర్తిబాయ్ ద్వితీయ స్థానం సాధించినట్లు చెప్పారు. నిమ్మనపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో 75 మంది విద్యార్థులకు గాను 66 మంది మొదటి సంవత్సరంలో 67 మందికి గాను 49 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. రెడ్డివారిపల్లె మోడల్‌స్కూల్‌కు చెందిన బి.సంజన (బైపిసి) ద్వితీయ సంవత్సరం 884 మార్కులు, సి.జ్ఞాన పూజ(ఎంఇసి) 862 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ చాటారని అన్నారు. రెడ్డివారిపల్లి మోడల్ స్కూల్ నందు ద్వితీయ సంవత్సరంలో 70 మందికి గాను 62 మంది విద్యార్థులు, మొదటి సంవత్సరంలో 66 మందికి గాను 60 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపల్ మూర్తి తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో ద్వితీయ సంవత్సరం సిఇసి ఫలితాల్లో 28 మంది గాను 22 మంది విద్యార్థులు, మొదటి సంవత్సరం సిఇసి ఫలితాల్లో 32 మందికి గాను 23 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. మొదటి సంవత్సరం ఫలితాల్లో మోడల్ స్కూల్‌కు చెందిన బేబీ(ఎంపిసి) 447 మార్కులతో, ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఎం.కీర్తి (ఎంపిసి) 423 మార్కులతో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. కెజిబివి పాఠశాలకు చెందిన విద్యార్థిని జి.మల్లేశ్వరి(సిఇసి) 447 మార్కులతో మండలంలో టాపర్లుగా నిలిచినట్లు పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు ఆ కళాశాలల ప్రిన్సిపల్స్ కే.శ్రీధర్, రాధాకృష్ణ, మూర్తి, ముని వెంకటమ్మ, అభినందనలు తెలిపారు.

ప్రతిభ చాటిన 'సిద్ధార్థ' కళాశాల విద్యార్థులు



అధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్, కరెస్పాండెంట్

ప్రజాశక్తి-మదనపల్లి

ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో ప్రశాంత్ నగర్‌లోని వెంకటరెడ్డి శ్రీ సిద్ధార్థ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రత్యేక ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపల్ ఈ.వెంకట్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన చాంబర్ నందు జరిగిన స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎంపిసిలో పి.లహరి(987) మార్కులు సాధిం చిందన్నారు. జ్యోతి వర్మ 983మార్కులు, బుష్రా అంజుమ్, ఫయాజ్ సుల్తానా లు982 మార్కులు, బి.సందీప్ నాయక్ 981మార్కులు సాధించారని తెలిపారు. జూనియర్ ఎంపిసిలో దేదీప్య సాయి 467మార్కులు సాధించి పట్టణంలో ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. అస్మా, మల్లి కార్జున, మహమ్మద్ వహీద్‌లు 463 మార్కులు సాధించారన్నారు. బైపిసిలో సుహా యిలా432 మార్కులు సాధించి కళాశాలకు పేరు ప్రతిష్టలు తీసుకొచ్చారని అభి నందించారు. ఎక్కువ మంది విద్యార్థులు ఉత్తమ మార్కులు సాదించారన్నారు. అనం తరం విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టి ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులతో పాటు కళాశాల డైరెక్టర్ హేమంత్ కుమార్ కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

'శ్రీకృష్ణారెడ్డి సిద్ధార్థ' విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి-మదనపల్లి

శుక్రవారం విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో స్థానిక ప్రశాంత్ నగర్‌లోని శ్రీకృష్ణారెడ్డి సిద్ధార్థ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారని ప్రిన్సిపల్ ఎన్. కృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన చాంబర్‌లో జరిగిన స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం బైపిసిలో1000 మార్కు లకుగాను ఎస్. మహేంద్ర 985 మార్కులు, ఎస్. రుషిత 976 మార్కులు ఎంపిసిలో జి .వంశి కృష్ణ 980, బి.బాలాజీ 976 మార్కులు, ప్రసన్న 974 మార్కులు, సిఇసిలో గాయత్రి966 మార్కులు సాధించి సాధించి అత్యుత్తమ ఫలితాలను సాధించారని తెలిపారు. ప్రథమ సంవత్సరం ఎంపిసి గ్రూపులో 470 మార్కులు గాను 465 మార్కులను వెంకట సాయి దీపక్, సుఫియాన్‌లు 465 మార్కులు సాధించి ప్రథమ సంవత్సరం ఫలితాలలో అత్యంత ప్రతిభ కనబరిచారని తెలిపారు. కావ్య శ్రీ 463 మార్కులు, గీతిక462 మార్కులు, స్పందన, ఆదిత్యలు 440 మార్కులు సాధించారన్నారు. బైపిసి



విద్యార్థులకు కేకు తినిపిస్తున్న ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి

గ్రూపులో 470 మార్కులకు గాను హరిత 427మార్కులు, జాహ్నవి424 మార్కులు సాధించారన్నారు. సిఇసిలో 500 మార్కులు, మదన్మోహన్465 మార్కులు, ఐశ్వర్య 463 మార్కులు, ఎంఇసి గ్రూపు నందు లావణ్య 464 మార్కులు సాధించి అత్యుత్తమ ఫలితాలను సాధించారని అన్నారు. ఇంతటి కృషికి కారకులైన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అధ్యాపక బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు కేకు తినిపించి అభినందనలు తెలిపారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ కళాశాల విద్యార్థులు



పవన్ (హెచ్ఇసి) 879

ప్రజాశక్తి-నందలూరు

ప్రభుత్వ జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపల్ శ్రీదేవి పేర్కొన్నారు. ద్వితీయ సంవత్సరంలో 30 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుగా 21 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ద్వితీయ సంవత్సరంహెచ్ఇసి నుండి పవన్ 879 మార్కులతో కళాశాల ప్రథమ స్థానంలో నిలిచారని తెలిపారు. సెకండ్ ఇయర్ సిఇసి నుంచి శివకీర్తి 836 మార్కులు, ఎంసిపిలో సాయి సుప్రజ 760 మార్కులు సాధిం చారని తెలిపారు. ఫస్ట్ ఇయర్ ఎంపిసిలో సాయి కీర్తన్ 424 మార్కులతో కళాశాలలో ప్రధాన స్థానం నిలిచాడని, సిఇసిలో వై.సునీత 393 మార్కులు, బైపిసిలో ఆగ్న చక్రాంత 369 సాధించారని తెలిపారు.



విద్యార్థినిని అభినందిస్తున్న కరస్పాండెంట్ శివగంగిరెడ్డి

మంచి మార్కులు సాధించిన 'ప్రతిభ' విద్యార్థులు

ప్రజాశక్తి-రాయచోటి

ఇంటర్మీడియట్ ఫలితాలలో ప్రతిభా జూనియర్ కళాశాల జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిచినట్లు కరస్పాండెంట్ ఆరమాటి శివగంగిరెడ్డి పేర్కొన్నారు. సీనియర్ ఇంటర్‌లో తపస్విని, ఎంపిసి(987), రెడ్డి నిఖిలేశ్వర్, ఎంపిసి(974), వాణిశ్రీ, ఎంపిసి(973), రుక్సర్,ఎంపిసి(969), వరలక్ష్మి, బైపిసి (962) ఉత్తమ మార్కులు సాధించారని తెలిపారు. జూనియర్ ఇంటర్‌లో రెడ్డిసల్మా, ఎంపిసి(462), అమృత వర్షిణి 460 (ఎంపిసి), హజీర (ఎంపిసి)428, శ్రీలక్ష్మీ(బైపిసి)416 ఉత్తమ ఫలి తాలు సాధించారని అన్నారు. విద్యార్థులకు,తల్లిదండ్రులకు కళా శాల తరపున అభినందనలు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధిం చడా నికి కృషి చేసిన అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో సత్తాచాటిన విద్యార్థులు

ప్రజాశక్తి-రామసముద్రం




నవ్య,ఎంసిసి(927)

ఇంటర్ పరీక్ష ఫలితాలలో రామసముద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపిసి గ్రూప్ విద్యార్థి శ్రీనివాసులు 858 మార్కులు సాధించి కళాశాలలో మొదటి స్థానంలో నిలిచారని ప్రిన్సిపల్ తెలిపారు. సిఇసిలో నసిబా 854 మార్కులు, మనోహర్ 850 మార్కులు సాధిం చారని, బైపిసి గ్రూపులో మాధవి 674 మార్కులు సాధించినట్లు తెలిపారు. జూనియర్ ఇంటర్‌లో సిఇసి గ్రూపులో గగన్ 446, సాధించి జూనియర్స్ ఫలితాల్లో మండలంలో మొదటి స్థానంలో నిలిచారు. చందు 410, ఎంపిసి గ్రూపులో వైష్ణవి 403, నందిని 323, బైపిసి గ్రూపులో అనూష 290 సాధించినట్లు తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో 63 మంది పరీక్షలు వ్రాయగా 37 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. మొదటి సంవత్సరంలో 88 మంది పరీక్షలు వ్రాయగా 20 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఆదర్శ పాఠశాల విద్యార్థులు 90 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 64 మంది ఉత్తీర్ణత సాధించారు. 71 శాతం పాసయ్యారు. జూనియర్ ఇంటర్ మొదటి స్థానంలో ఎంపిసిలో హిమశ్రీ, 441, సుస్మిత 441, ఉదయ్ కిరణ్ 439, అనిత 436 మార్కుల సాధించారు.సీనియర్ ఇంటర్ లో 88 మంది పరీక్షలు వ్రాయగా 76 మంది ఉత్తీర్ణత సాధించారు. 86 శాతం పాసైనట్లు తెలిపారు.సీనియర్ ఇంటర్ ఫలితాల్లో కళాశాల మొదటి స్థానంలో ఎంపిసి వై.నవ్య 927 మార్కులు సాధించి సీనియర్స్ ఫలితాల్లో మండలంలో మొదటి స్థానంలో నిలిచింది. ఎంఇసి సుస్మిత 920, ఎంపిసి తస్మియా 919మార్కుల సాధించినట్లు ప్రిన్సిపల్ మునస్వామి నాయక్ తెలిపారు.

పందికుంటలో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి-గాలివీడు

మండలం లోని పందికుంట గ్రామ పంచాయతీ బత్తినవాండ్లపల్లి, సుగాలి తాండా, దేవరపల్లి, పుష్పగిరి, బాలం వాండ్లపల్లి గ్రామాల్లో మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి విస్తృతంగా ప్రచారం చేశారు. రానున్న ఎన్నికల్లో రాయచోటి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. రాంప్రసాద్‌రెడ్డిని గెలిపిస్తే ఎళ్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తారని చెప్పారు. టిడిపితోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు మందపాటి రవీంద్రబాబు, మాజీ సర్పంచ్ మిట్టే నాయక్, చక్కా బాబు,ప్రభాకర్‌రెడ్డి, మాజీసర్పంచ్ పార్థసారథిరెడ్డి,యర్రనాగు రామచంద్రారెడ్డి,మాజీ సర్పంచ్ మహమ్మద్ పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు

ముమ్మరంగా వాహనాల తనిఖీ

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

ఎన్నికల నేపథ్యంలో వాహన తనిఖీలను పోలీసులు ముమ్మరంగా చేస్తున్నారు. శుక్రవారం మండలంలోని కోడూరు గ్రామ సరిహద్దుల్లో సీఐ ఈశ్వరయ్య ఆధ్వర్యంలో వాహన తనిఖీలు చేపట్టారు. ఎన్నికల నేపథ్యంలో నగదు, మద్యం తరలించకుండా వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నట్లు సీఐ ఈశ్వరయ్య తెలిపారు. రూ.50 వేల కంటే ఎక్కువ నగదు రవాణా చేయరాదన్నారు. సరైన పత్రాలు లేకుండా నగదు రవాణా చేస్తే సీజ్ చేస్తామని తెలిపారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వాలంటీర్లకు జీతాలు పెంచుతాననడం విడ్డూరం

ప్రజాశక్తి - వేంపల్లె

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు వాలంటీర్లకు రూ.10 వేలు జీతాలు ఇస్తానని చెప్పడం విడ్డూరంగా ఉందని వైఎస్ఆర్ రైతు విభాగం ప్రధాన కార్యదర్శి మస్తాన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు ఓటమి భయంతో వాగ్దానాలు చేస్తున్నట్లు చెప్పారు. మొన్నటి వరకు వాలంటీర్ల వ్యవస్థ బాగాలేదని చెప్పిన చంద్రబాబు ఇప్పుడు వారికి నెలకు రూ.10 వేలు ఇస్తామని చెప్పడం గమనార్హమన్నారు. తెలుగు దేశం పార్టీ అధికారంలో రాదని తెలిసినప్పటి నుంచి చంద్రబాబు వాలంటీర్లను మభ్య పెడుతున్నారని విమర్శించారు. నిమ్మగడ్డ ప్రసాద్‌చే ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదు చేయించి వాలంటీర్ల ద్వారా పెన్షన్లు ఇంటింటికి పంపిణీ చేయకుండా చేశారని తెలిపారు. ఇంటి వద్ద పెన్షన్లు ఇవ్వకపోవడంతో లబ్ధిదారులు చాలా ఇబ్బందులు పడ్డారన్నారు. సంక్షేమం, అభివృద్ధి, ఆర్థికసాయం అంది ఉంటే వైసిపికి ఓట్లు వేయాలని ప్రజలను కోరిన వ్యక్తి సిఎం జగన్‌రెడ్డి అన్నారు. ఎన్ని పార్టీలు కలిసి వచ్చిన జరగబోయే ఎన్నికల్లో వైసిపి విజయం సాధించి మళ్లీ సిఎంగా జగన్ ప్రమాణ స్వీకారం చేస్తారని ఆయన తెలిపారు.

నేడు నాగులగట్టుపల్లె ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - చక్రాయపేట

220కెవి చక్రాయపేట సబ్‌స్టేషన్ నుండి వెలువడే 33కెవి నాగులగుట్టపల్లి ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 8:15 నుండి 12:00 గంటల వరకు (ఎల్‌సి) తీసుకున్నట్లు ఎఇఇ ప్రవీణ్ కుమార్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆ సమయంలో 33కె.వి నాగులగుట్టపల్లి, 33కె.వి చిలకామ్‌పల్లి సబ్‌స్టేషన్ల నుండి విద్యుత్ వెలువడే గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ఈ విషయాన్ని వినియోగదారుల గమనించాలని కోరారు.

ఎన్‌డిఎ కూటమికే మాదిగ సంఘాల మద్దతు

ముద్దనూరు : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మార్పీఎస్, ఎమ్ఎస్పీ, ఇహెచ్‌పి మాదిగ సంఘాల మద్దతు ఎన్‌డిఎ కూటమికే ఉంటుందని ఎమ్ఎస్పీ జిల్లా కార్యదర్శి గంగులయ్య మాదిగ తెలిపారు. జమ్మలమడుగులోని దేవగుడి గ్రామంలో శుక్రవారం మాదిగ సంఘాలు నాయకులు ఎన్‌డిఎ కూటమి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణరెడ్డిని కలిసి తమ మద్దతు తెలిపారు. ఎన్‌డిఎ కూటమి అధికారంలోకి వస్తే ఎబిసిడి వర్గీకరణకు సహకరిస్తామని టిడిపి, బిజెపి నాయకులు తెలపడంతో మాదిగ సంఘాలు మద్దతు తెలిపాయన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు హరిక్రిష్ణ, రవీంద్ర, ఎంఎస్పి నాయకులు మునిస్వామి పాల్గొన్నారు.

బలిజలకు వైసిపి అండగా ఉంటుంది

ఆత్మీయ సమావేశంలో ఎంపీ వై.ఎస్.అవినాష్‌రెడ్డి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

శ్రీకృష్ణదేవరాయల ఆశ యాలను నెరవేరుస్తున్న ఏకైక నాయకుడు మన జగనన్న అని ఎంపీ వైఎస్ అవి నాష్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని వైయ స్సార్ ఆడిటోరియంలో శుక్రవారం పులి వెందుల నియోజక వర్గస్థాయి బలిజలకు ఆత్మీయ సమా వేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ శ్రీకృష్ణ దేవరాయలు అంటే గుర్తు వచ్చేది ఆలయాలు, నీటి నిల్వలకు సంబంధించి ఆయ న చేసిన పనులు అని తెలిపారు. జగనన్న ప్రభు త్వం వచ్చి ఆయన ఆశయాలు నెరవేర్చారని. అంతేకాకుండా పులివెందులలో విద్యాభివృద్ధికి సంబంధించి పాలెం దొరస్వామి నాయుడు కొంత స్థలాన్ని కేటాయించారని, అక్కడ ఒక స్కూల్ కాలేజీ కూడా ఏర్పాటు చేశారని తెలిపారు. గత ప్రభుత్వాలు అక్కడ కావాల్సిన వస్తువులు సమకూర్చలేకపోయాయని.. కానీ జగ నన్న ప్రభుత్వం వస్తూనే ఆ పాఠశాలను ఒక మోడల్ స్కూల్‌గా జగనన్న చేశారని తెలిపారు. తనపై ఎన్నో కుట్రలు పన్ను తున్నారని, కానీ నేను ఏ తప్పు చేయనని అన్నారు. జగనన్నను ఎదిరించలేక, కూటమితో పార్టీలన్నీ ఒక్కటై అబద్దానికి రంగులు పూసి విమర్శలు చేస్తున్నారని ఎంపీ తెలిపారు. బలిజ, కాపు సోదరులకు జగనన్న ప్రభుత్వం ఎప్పటికీ అండగా ఉంటుందన్నారు. ఇప్పటి కూడా ఈ రాబోయే ఎన్నికల్లో బలిజ సోదరులకు 31ఎమ్మెల్యే స్థానాలను, ఎంపీకి ఐదు స్థానాలను ఇచ్చిన ఘనత జగన్ అన్న దేనని తెలిపారు. బలిజ సోద రులపైన ఎంత నిబద్ధతగా సీఎం జగనన్న పని చేస్తున్నారనేది తెలిసిపోతుందన్నారు. కాపు నేస్తం ఏర్పాటు చేసి నిధులు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ఆలయాల అభి వృద్ధికి ఒక్క పులివెందులకు సంబంధించి దాదాపు రూ.100 కోట్లపై నిధులు ఇచ్చార న్నారు. మీకు ఏం కావాలో ముందే తెలుసుకొని ఇచ్చే నాయకుడు జగనన్న అని ఎంపీ తెలిపారు. గతంలో గండికోట జలాశయంలో 5,6 టీఎంసీలు కన్నా నీరు నిల్వ ఉండేది



మాట్లాడుతున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

కాదన్నారు. జగనన్న ప్రభు త్వం వచ్చిన వెంటనే 27 టీఎంసీల నీరును నిల్వ ఉంచారన్నారు. ఈ ప్రాజెక్టు కింద 900 కోట్లు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ద్వారా 14 గ్రామాలకు ఇచ్చారన్నారు. చిత్రావతి ప్రాజెక్టుకు సంబంధించి ఎక్కువ నీరు ఉండేది కాదన్నారు. జగనన్న ప్రభు త్వం వచ్చిన వెంటనే సంవత్సరం పది టీఎంసీలు నిలువ ఉంచారన్నారు. ముం దుగా శ్రీకృష్ణదేవరాయల చిత్ర పటా నికి పూలమాలలు వేసి ఎంపీ, వైయస్ మనోహర్‌రెడ్డి, వైయస్ మధు నివాళులర్పించారు. కార్యక్రమంలో బలిజ సం ఘం అధ్యక్షుడు గూడూరు గురు ప్రసాద్, సఘ నాయకులు కడియాల లక్ష్మీ నారా యణ, గురు మోహన్, మాజీ రంగ నాథ స్వామి గుడి చైర్మన్ వెంకట సుబ్బయ్య, అంకాలమ్మ గుడి చైర్మన్ బ్యాటరీ ప్రసాద్, సోపాల వీర, మురళి, తోటం శెట్టి హరి కృష్ణ, కౌన్సిలర్ శైలజ, ఐటి ఏ సాయి, జయ, సర్వేశ్వర, కృష్ణ, రాజి, గండి దేవ స్థాన చైర్మన్ తేజ, మున్సిపల్ చైర్మన్ వం ప్రసా ద్, డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆఫీస్, కౌన్సిలర్ జేసీ ఇన్ ఛార్జి కిషోర్, కోడి రమణ, అన్ని మండలాల బలిజ సంఘ నాయకులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ చూపిన విద్యార్థులతో కరెస్పాండెంట్, అధ్యాపక బృందం

విఆర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి - మైదుకూరు

ఇంటర్మీడియట్ బోర్డు శుక్రవారం విడుదల చేసిన పరీక్ష ఫలితాల్లో స్థానిక విఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని ఆ కళాశాల కరెస్పాండెంట్ ఎస్. వెంకట్ రాముడు తెలిపారు. కళాశాలకు చెందిన ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విద్యార్థి కే.గురుప్రవళిక 976 (1000) సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచిందని తెలిపారు. అలాగే కె.నాగేశ్వరి 965 సాధించింది. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో ఎస్ఆర్. మోక్షిత్‌రెడ్డి 457(470), ఎం.లోహిత 441 మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు. మిగిలిన విద్యార్థులు కూడా ఉత్తమ ప్రతిభ చూపారని తెలిపారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రిన్సిపల్ తిరుమలేశు, అధ్యాపకులు అభినందించారు.

నియోజకవర్గ స్థాయిలో 'మేధా' ఫస్ట్


శుక్రవారం విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో మైదుకూరు నియోజకవర్గంలో మేధా జూనియర్ కాలేజి ప్రథమ స్థానంలో నిలిచింది. కళాశాలలో చదువుతున్న జూనియర్ ఎంపీసీ ఇంటర్మీడియట్‌లో కె.యతీశ్వర్ 470 మార్కులకుగాను 463, కెవి సుజిత్ 462, పివీ స్వప్న 461, బైపీసీలో టీ.కావేరి 426 మార్కులు సాధించి నియోజకవర్గ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ద్వితీయ ఇంటర్మీడియట్‌లో ఎంపీసీలో ఎస్ ఇమాన్ 987, డి శివరాం 985, పి జోషిత 980, ఎస్ షాహిన్ 979 మార్కులు సాధించి ఉత్తమ ఫలితాలు పొందారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థులను ప్రత్యేకంగా అభినం దించారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 83 శాతం ఉత్తీర్ణత

చక్రాయపేట : చక్రాయపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో 83శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపల్ షేక్ రంతుబాషా తెలిపారు. మొదటి సంవత్సరం 37 మంది పరీక్షకు హాజరు కాగా 21 మంది ఉత్తీర్ణత సాధించారు. రెండో సంవత్సరం 29 మంది పరీక్షకు హాజరు కాగా 24 మంది ఉత్తీర్ణత సాధించారు. కాలేజీ ప్రథమ స్థానం ద్వితీయ సంవత్సరం షేక్ సాహిన (బైపిసి) 935 మార్కులు, ద్వితీయ స్థానం పటాన్ సమీనా(బైపీసీ) 930 మార్కులు, తృతీయ స్థానం కొండవాండ్ల సాయి రేణుక (ఎంపీసీ) 849 మార్కులు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రథమ స్థానం టి రెడ్డి శంకర్(ఎంపీసీ) 424 మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించడానికి కృషి చేసిన అధ్యాపకులను, మంచి మార్కులు తెచ్చిన విద్యార్థులను ప్రిన్సిపల్ అభినందించారు.

మెరిసిన రైతుబిడ్డ

చాపాడు : ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర ఫలితాల్లో చాపాడు గ్రామానికి చెందిన రైతుబిడ్డ రాజోలి రాజేశ్వర్‌రెడ్డి ఎంపీసీ విభాగంలో 465/470కి సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. చాపాడు గ్రామానికి చెందిన రాజోలి మనోహర్‌రెడ్డి కుమారుడు రాజేశ్వర్ రెడ్డి పదవ తరగతిలో కూడా 565 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. ప్రస్తుతం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విజయవాడ శ్రీచైతన్యలో విద్యను అభ్యసించాడు. ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందిస్తున్నారు. భవిష్యత్‌లో మరింత ప్రతిభ చాటి జీవితంలో ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. గ్రామానికి మంచి పేరు తేవాలని కోరారు.



రాజేశ్వర్‌రెడ్డి

ఉషాకిరణ్ పూర్వ విద్యార్థి ప్రతిభ

వేంపల్లె : ఇంటర్ ఫలితాల్లో ఉషాకిరణ్ పాఠశాల పూర్వ విద్యార్థి మేకల పూర్ణశ్రీ ప్రతిభ చాటినట్లు కరస్పాండెంట్ రమణారెడ్డి తెలిపారు. శుక్రవారం ఇంటర్ ఫలితాలను ప్రభుత్వం విడుదల చేయడంతో ఉషాకిరణ్ పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థి మేకల పూర్ణశ్రీ ఎంపిసి విభాగంలో 470 మార్కులకుగాను 465 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనపరిచినట్లు చెప్పారు. తమ పాఠశాల పూర్వ విద్యార్థి ఇంటర్‌లో రాణించడం హర్షనీ యమన్నారు. భవిష్యత్తులో మరింతగా రాణించాలని ఆకాంక్షించారు.



పూర్ణశ్రీ



డిఎల్‌ను సన్మానిస్తున్న టిడిపి నాయకులు

డిఎల్‌ను కలిసిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి - ఖాజీపేట

మాజీ మంత్రి డిఎల్ రవీంద్రారెడ్డిని టిడిపికి చెందిన పలువురు నాయకులు శుక్రవారం ఆయన నివాసంలో కలిశారు. తెలుగుదేశం పార్టీ మైదుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్‌కు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు డిఎల్ ప్రకటించడం పట్లహర్షం వ్యక్తం చేస్తూ శాలువాతో ఆయనను ఘనంగా సత్కరించారు. పోలింగ్ బూత్ నెంబర్ 195 ఇన్‌ఛార్జి కమలాపురం గౌస్ మొహిద్దిన్, తెలుగుదేశం పార్టీ నాయకులు గంగవరం ఆదినారాయణరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు కలెక్టర్ సత్యం పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

టిడిపికి అవకాశమివ్వండి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి అవకాశం ఇవ్వాలని మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి తనయుడు రామిరెడ్డి కోరారు. శుక్రవారం పట్టణ పరిధిలోని రాజీవ్‌నగర్ కాలనీ సమీపంలో ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బీటెక్ రవి), కడప పార్లమెంట్ అభ్యర్థి చడిపిరాళ్ల భూపేష్‌రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు భాస్కర్‌రెడ్డి, బాషా, ఖాసింవల్లి, లక్ష్మీదేవి, వీరమ్మ, హరిప్రియ, రమీజా, కుమార్ పాల్గొన్నారు.

టిడిపితోనే రాష్ట్ర భవిష్యత్తు

పులివెందుల అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

టిడిపితోనే రాష్ట్ర భవిష్యత్తు సాధ్యమని కూటమి పులివెందుల అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి మారెడ్డి బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని అలిరెడ్డిపల్లె, ఎగువ తూపల్లె గ్రామాల్లో టిడిపి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టిడిపి మేనిఫెస్టో, సూపర్ సిక్స్ పథకాల గురించి ఇంటింటికీ తిరిగి ప్రజలకు రవీంద్రనాథ్ రెడ్డి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కూటమి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనను, ఎంపీ అభ్యర్థి అయిన భూపేష్‌రెడ్డిని గెలిపంచాలని కోరారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్‌రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దువ్వూరు : మండలంలోని జిల్లెల్ల పంచాయతీ భాకరాపేట గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి టిడిపి మినీ మేనిఫెస్టోలోని పథకాలను మైదుకూరు టిడిపి నియోజకవర్గ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ వివరిం చారు. తమ ప్రభుత్వం వస్తే మహిళలకు పెద్దపీట వేస్తామ న్నారు. కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ బోరెడ్డి రమణారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మైదుకూరు : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలపై తెలుగుదేశం పార్టీ నాయకులు శుక్రవారం పట్టణంలోని నాలుగో వార్డులో ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గ ఎన్డీఏ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్‌ను గెలిపించాలని కోరారు. మున్సిపాలిటీ సీనియర్ నాయకులు కోన సుబ్బారావు, తెలుగు యువత పట్టణ అధ్యక్షులు ముడియం ప్రసాద్, బూత్ ఇన్‌ఛార్జి పోతురాజు రాము, టిడిపి యువ నాయకులు కోన క్రిష్ణ, జనసేన నాయకులు కోన మునెయ్య, ముడియం శ్రీను పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న వైసిపి నాయకులు

వైసిపిని గెలిస్తే రాష్ట్రం మరింత అభివృద్ధి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

వైసిపిని గెలిపిస్తే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ఆ పార్టీ మున్సిపల్ ఇన్‌ఛార్జి వైయస్ మనోహర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని అంకాలమ్మపేట వీధిలో నుండి వైసిపి ఎన్నికల ప్రచారాన్ని మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరిగి వైసిపి ప్రభుత్వ పాలనలో పేద ప్రజలకు ప్రభుత్వం అందజేస్తున్న పథకాల గురించి వివరించారు. ప్రతి ఓటరు కచ్చితంగా మళ్లీ వైసిపి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. మళ్లీ వైయస్ జగన్మోహన్ రెడ్డి పులివెందుల నుంచి అత్యధిక మెజారిటీతో గెలిచి ముఖ్యమంత్రిగా అయితేనే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సివిల్ సప్లై డైరెక్టర్ హాల్ గంగాధర్‌రెడ్డి, కో-ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి , సుధీకర్‌రెడ్డి, ఖాదర్‌బాషా, కిషోర్, చంద్ర మౌళి, కౌన్సిలర్లు లక్ష్మీ భార్గవి, కోడి రమణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వైసిపిలో చేరిన టిడిపి కార్యకర్తలు

టిడిపి నుంచి వైసిపిలో 30 కుటుంబాలు చేరిక

ప్రజాశక్తి - చక్రాయపేట

మండలంలోని కుప్పం పంచాయతీ బురుజుపల్లి గ్రామంలో శుక్రవారం మాజీ సర్పంచ్ పత్తి కృష్ణయ్య, మాజీ డీలర్ వెంగల్‌రెడ్డితో పాటు 30 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ వైసిపిలో చేరడంతో మండల ఇన్‌ఛార్జి వైఎస్ కొండారెడ్డి శాలువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొండారెడ్డి మాట్లాడుతూ పార్టీలు, కులాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిదే అన్నారు. కార్యక్రమంలో సమన్వయ్యకర్త ఓబుల్‌రెడ్డి, కుప్పం గ్రామ సర్పంచ్ గంగయ్య, ఈశ్వర్‌రెడ్డి, కార్యకర్తల అభిమానులు పాల్గొన్నారు.

సామాజిక ఆరోగ్య కేంద్రంలో అన్న ప్రసాద వితరణ

ప్రజాశక్తి - మైదుకూరు

మైదుకూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య పరీక్షల నిమిత్తం వచ్చిన గర్భిణులు రోగులకు మాత అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా 150 మందికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. చాపాడు మండలం బద్రిపల్లె గ్రామానికి చెందిన పల్లవి షాపింగ్ మాల్ నిర్వాహకులు, ఇంద్రప్రస్థ డెవలపర్స్ భాగస్వామి గుత్తి వీరకిషోర్ యాదవ్ ఆర్థిక సహాయంతో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా దాత గుత్తి వీర కిషోర్ యాదవ్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదన్నారు. కార్యక్రమంలో ఇమ్మడిశెట్టి సతీష్ బాబు, మోడీ ఉపేంద్ర, వాగ్దాడం శివశంకర్, వైద్యాధికారి డాక్టర్ జ్యోష్ణ, సామాజిక ఆరోగ్య కేంద్ర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



అన్నదానం వడ్డిస్తున్న దాతలు

ప్రయివేట్ నీటి సరఫరా ట్యాంకర్లకు భలే గిరాకీ

ప్రజాశక్తి - చాపాడు

మైదుకూరు నియోజకవర్గ వ్యాప్తంగా గతంలో ఎన్నడులేని విధంగా ఈ ఏడాది నీటి ఎద్దడి అధికంగా కనిపిస్తున్నది. గతంలో ఉమ్మడి కడప జిల్లాలోని రాయచోటి, కడప పట్టణాలలో నీటి ఎద్దడి అధికంగా కనిపించేది. అయితే ఈ ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల మైదుకూరు ప్రాంతంలో కూడా నీటికి కటకట ఏర్పడింది. మైదుకూరు నియోజకవర్గం పరిధిలోని ఎస్ఆర్-1, ఎస్ఆర్-2, బ్రహ్మ సాగర్, కుందూ నది, పెన్నా పరివాహక ప్రాంతాల్లో నీరు అధికంగా ఉండడం వలన వాటి ప్రభావంతో వాటి పరిధిలోని చెరువులు, వాగులు, వంకలు నీటితో నిండి ఉండేవి. ఈ ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా చెరువులకు, డ్యాములకు నీరు విడుదల కాలేదు. భూగర్భ జలాలు అడుగంటాయి. చేతిపంపులకు కూడా వేసవిలో ఎలాంటి ఇబ్బంది లేకుండా నీరు వచ్చే పరిస్థితి నుంచి 300 నుంచి 400 అడుగుల వరకు బోర్లకు కూడా నీరు రాని పరిస్థితి ఏర్పడింది. దీంతో ముఖ్యంగా మైదుకూరు పట్టణంతోపాటు నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాలకు తాగునీటి ఎద్దడి తలెత్తింది. పంట పొలాలు, గృహాల వద్ద ఉన్న ప్రయివేట్ వ్యక్తుల బోర్లకు మంచి డిమాండ్ ఏర్పడింది. ట్యాంకర్‌కు నీటిని నింపితే రూ.700-రూ.1000 వసూలు చేస్తున్నారు. ట్రాక్టర్ ట్యాంకర్ వారు వాటిని రూ.2 వేల వరకు అమ్మకాలు చేసుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వం నీటి సరఫరా చేయడంలో విఫలం కావడంతో కొంతమంది వాటి కోసం వేచి ఉండకుండా ప్రయివేట్ వ్యక్తుల ద్వారా నీటిని కొనుగోలు చేసుకుంటున్నారు. ఇదే అదునుగా ట్రాక్టర్, లారీల ద్వారా ట్యాంకర్ల నీటిని అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. ప్రజలకు నీటి అవసరం అధికం కావడంతో ఏమీ చేయలేని పరిస్థితిలో నీటిని కొనుగోలు చేస్తూన్నారు. మే నెలలో పరిస్థితి మరింత దారుణంగా ఉంటుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బోర్ల వద్ద ట్యాంకర్లు క్యూ లైన్‌లో నిలుస్తున్నాయి. చాలా వరకు బోర్లలో కూడా రెండు మూడు గంటల కన్నా మించి నీరు రావడం లేదు. దీంతో సమృద్ధిగా నీరు ఉన్న బోర్ల యజమానులకు పది రూపాయలు సొమ్ము చేసుకునే అవకాశం ఏర్పడింది. ప్రభుత్వం ఇప్పటికైనా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టి, రాబోయే రోజులలో తాగునీటి ఎద్దడి రాకుండా వర్షపు నీటిని నిల్వ ఉంచే ఏర్పాట్లు చేసుకోవాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



శ్రీనగరం వద్ద ప్రయివేట్ వ్యక్తుల బోరు నుండి నీటిని నింపుకుంటున్న ట్యాంకర్

పెండింగ్ వేతనాలు ఇవ్వాలి : డివైఎఫ్ఐ



మాట్లాడుతున్న శివకుమార్

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

జిల్లాలో బిసి హాస్టల్స్‌లో ట్యూటర్లుగా పని చేస్తున్న వారికి సంవత్సరం నుండి పెండింగ్‌లో ఉన్న వేతనాలు ప్రభుత్వం విడుదల చేసి ఆదుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ కోరారు. శుక్రవారం స్థానిక మస్టర్ ప్లాంట్ వద్ద విలేఖరుల సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లా డుతూ ఉమ్మడి కడప జిల్లా వ్యాప్తంగా బిసి సంక్షేమ హాస్టల్స్‌లో విద్యార్థులకు ఉదయం, సాయంత్రం వేళ సబ్జెక్ట్ టీచర్లు విద్యార్థులకు ట్యూషన్ చెబుతున్నారు. వీరికి నెలకు రూ.1500 ప్రకారం ఒక్కో సబ్జెక్ట్ టీచర్‌కు ఇస్తారన్నారు. ఇది నిరుద్యోగులకు కొద్దిపాటి ఉపయోగపడుతుందన్నారు. కానీ గత సంవత్సరం కాలంగా ట్యూటర్లకు వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ప్రభుత్వం, అధికారులు స్పందించి బిసి హాస్టల్స్‌లో పని చేస్తున్న ట్యూటార్లకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. సమావేశంలో జిల్లా కమిటీ సభ్యుడు ప్రసాద్, పట్టణ సహాయ కార్యదర్శి మహేష్ యాదవ్ పాల్గొన్నారు.

కానపల్లిలో వచ్చే ఏడాదికి అన్ని మౌలిక వసతులు కల్పిస్తా

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

2024 జూన్ 4న ఎన్నికల ఫలితాల తర్వాత జగన్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 2025 జూన్ 4లోపు కానపల్లి గ్రామంలో కావాల్సిన మౌలిక వసతులు కల్పిస్తానని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. మండల పరిధిలోని కొత్తపల్లి పంచాయతీ కానపల్లి గ్రామంలో శుక్రవారం రాచమల్లు, ఆయన సతీమణి రమాదేవి, కుమారుడు రాచమల్లు రాఘవేంద్రరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కానపల్లి గ్రామ వైసిపి నాయకులు బండి రమణారెడ్డి, దివంగత నేత మాజీ ఎమ్మెల్యే ఎంవిఆర్ తనయులు వైసిపి నాయకులు మల్లెల మురళీధర్‌రెడ్డి, మల్లెల రాజారాంరెడ్డి, ఆప్కాబ్ చైర్మన్ ఝాన్సీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన రాచమల్లుకు ఘన సన్మానంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ వైసిపి అభ్యర్థిగా తనను బలపరుస్తూ ఇక్కడి గ్రామ ప్రజలు ఆహ్వానించడం ఆనందంగా ఉందన్నారు. కొత్తపల్లి సర్పంచ్ శివ చంద్రారెడ్డి వ్యక్తిగత కక్ష పెట్టుకుని పార్టీ మారారని తెలిపారు. ఎవరు ఎటు వెళ్లిన జనం మాత్రం జగన్ వైపే ఉన్నారన్నారు. రానున్న ఎన్నికలలో తనకు, కడప ఎంపీ అభ్యర్థి వైయస్ అవినాష్‌రెడ్డికి ప్రజలు తమ అమూల్యమైన ఓట్లు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి శేఖర్, పోరెడ్డి నరసింహారెడ్డి, కె.రామసుబ్బయ్య పెద్ద ఎత్తున వైసిపి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే శివప్రసాదరెడ్డి

ఉపకారవేతనాలు అందజేయడం అభినందనీయం

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) :పాలిటెక్నిక్ చదివే విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేయడం అభినందనీయమని పూర్వ విద్యార్థుల సంఘం సమన్వయకర్త పి.గురుమూర్తి రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో మెరిట్ స్కాలర్షిప్ ప్రధానోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల పూర్వపు విద్యార్థి ప్రణీత్ గ్రూప్ సిఎండి, కామరాజు అన్నపూర్ణమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ప్రణీత్ నరేంద్ర ఆర్థిక సహాయంతో కళాశాల రెండవ, మూడవ సంవత్సర విద్యార్థులకు మెరిట్ స్కాలర్షిప్‌లు అందజేశారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పూర్వ విద్యార్థుల సంఘం సమన్వయకర్త పి.గురుమూర్తిరెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలకు పూర్వ విద్యార్థి ప్రణీత్ నరేంద్ర సేవలు అమూల్యమన్నారు. ప్రిన్సిపల్ జగదీశ్వరుడు మాట్లాడారు. కళాశాల సిబ్బందిచే మెరిట్ స్కాలర్షిప్స్ అందజేసిన ప్రణీత్ నరేంద్రను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సివిల్, మెకానికల్, కంప్యూటర్, ఈసిఈ, ట్రిపుల్ ఇ విభాగాధిపతులు, దాతలు పాల్గొన్నారు.

మద్యపాన నిషేధం హామీ అమలేదీ?

ప్రజాశక్తి-పీలేరు

మద్యపానం దశల వారీ నిషేధం చేస్తానని గత ఎన్నికల ప్రచారంలో జగన్మోహన్ రెడ్డి మహిళలకు హామీ ఇచ్చి మోసం చేశారని ఎన్‌డిఎ నాయకులు అన్నారు. శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో వారు మాట్లాడుతూ జె బ్రాండ్, నాసిరకం మద్యం అమ్మకాల ద్వారా రూ.కోట్ల రూపాయలు లూటీ చేస్తూ వచ్చే ఎన్నికల్లో ఓట్లు కొనాలని చూస్తున్న జగన్‌కు ఓటమి తప్పదని జోస్యం చెప్పారు.

షర్మిల సభను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

కడప పార్లమెంట్ అభ్యర్థి వైయస్ షర్మిల బహిరంగ సభ శనివారం సాయంత్రం జరుగనున్నదని, సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్‌పార్టీ అధికార ప్రతినిధి నజీర్ అన్నారు. స్థానిక కళ్యాణమండపంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక వన్‌టౌన్ సర్కిల్ నుండి ర్యాలీ మొదలవుతుందన్నారు. గాంధీరోడ్డు, టి.బి.రోడ్డు, రాజీవ్‌సర్కిల్ మీదుగా శివాలయం సర్కిల్‌కు చేరుకొని అక్కడ బహిరంగ సభ ఉంటుందన్నారు. ఈ సభను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో మూవ్‌మెంట్‌ఫర్ పీస్ అండ్ జస్టిస్ (యంపిజె) నాయకులు సలీం, సిపియం నాయకులు పాల్గొన్నారు.

కుప్పకూలిన బిసి బాలికల వసతిగృహం

విద్యార్థినులకు తప్పిన ప్రాణాపాయం..
అధికారుల నిర్లక్ష్యం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

పట్టణంలోని ప్రయివేట్ మట్టి మిద్దెలో నిర్వహిస్తున్న బిసి బాలికల వసతి గృహం కుప్పకూలిందని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన హెచ్‌డబ్ల్యుఓ సత్యవతి, జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి, బిల్డింగ్ యజమాని మునిరెడ్డిపై చర్యలు తీసుకోవాలని పిఎస్‌వైఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ఓబులేసు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఓబులేసు పోలీసు ఉన్నతాధికారుల సమక్షంలో విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ గతంలో ఇక్కడ ఉన్న బిల్డింగ్‌లో బిసి కాలేజి వసతి గృహం ఉండేదన్నారు. తర్వాత బిల్డింగ్ శిథిలావస్థకు చేరకుందని గ్రహించి కలెక్టర్, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ ఆదేశం మేరకు మోడంపల్లె బైపాస్ రోడ్డులోని పక్కా బిల్డింగ్‌కు తరలించారన్నారు. తర్వాత ఇదే బిల్డింగ్‌ను అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ కృష్ణయ్య ఓనర్‌తో కుమ్మక్కై విద్యార్థునుల ప్రాణాలతో చెలగాటం అడరాని ఆరోపించారు. రాత్రి పూట హస్టల్‌లోని బిల్డింగ్‌లో ఒక రూమ్ పై స్లాబ్ మొత్తం కిందపడిందన్నారు. ఆ సమయంలో విద్యార్థులు లేకపోవడం అదృష్టమన్నారు. ఇంత జరిగిన జిల్లా బిసి వెల్ఫేర్ ఆఫీసర్ తూతూ మంత్రంగా విచారణ జరిపి అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ కృష్ణయ్యను, డబ్ల్యు హెచ్ఓ సత్యవతిపై చర్యలు తీసుకోకుండా వదిలేయడం అన్యాయమన్నారు. తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల అభ్యర్థన మేరకు బాలికలకు పక్కా హాస్టల్స్ ఏర్పాటు చేయాలని, కనీస సాదూపాయాలు, రక్షణ సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఉన్నతాధికారులను కోరారు. విద్యార్థి, యువజన నాయకులు నాగరాజు, హరిత, లక్ష్మి, ప్రేమ్, రాయలసీమ మహిళ శక్తి రాష్ట్ర నాయకురాలు లక్ష్మిదేవి పాల్గొన్నారు.



విద్యార్థులను విచారణ చేస్తున్న పోలీసులు

రాజంపేటకు పూర్వ వైభవం తీసుకొస్తాం : 'చమర్తి'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

బ్రిటీష్ వారి కాలంలోనే రాజంపేట రెవెన్యూ డివిజన్ ఎంతో అభివృద్ధి చెందిందని, పాలకుల నిర్లక్ష్యం కారణంగా ప్రస్తుతం ఎంతో వెనకబడిపోయిందని, తాము అధికారంలోకి వస్తే రాజంపేటను అన్ని విధాల అభివృద్ధి చేసి పూర్వవైభవం తీసుకొస్తామని టిడిపి పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు, ఎన్‌డిఎ కూటమి రాజంపేట ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డి, సుగవాసి సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. శుక్రవారం ఎ.బి.చంద్రారెడ్డి గార్డెన్స్‌లో జగన్ మోహన్‌రాజు ఆధ్వర్యంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీ రామచంద్రయ్య, సుగవాసి సుబ్రహ్మణ్యం, చమర్తి జగన్ మోహన్‌రాజు మాట్లాడుతూ ఇసుక దందా, ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయి తీవ్ర నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. తాము అధికారంలోకి వస్తే అన్నమయ్య డ్యాం పునర్నిర్మాణంతోపాటు రాజంపేటకు వైద్య కళాశాల తీసుకొస్తామని తెలిపారు. ఉపాధి లేక విదేశాలకు వలసలు పోతున్నారని తెలిపారు. అన్ని వనరులు పుష్కలంగా ఉన్న ఈ ప్రాంతంలో పరిశ్రమలు తీసుకొచ్చి వలసలు నివారిస్తామని తెలిపారు. రాజంపేట నియోజకవర్గం, పార్లమెంట్ స్థాయిలో సమస్యలు కోకొల్లలుగా ఉన్నాయని, వాటన్నిటినీ పరిష్కరించి రాజంపేట ను అన్ని విధాల అభివృద్ధి చేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు యల్లటూరు శ్రీనివాసరాజు, బిజెపి నాయకులు పోతుగుంట రమేష్ నాయుడు, నాగోతు రమేష్ నాయుడు, టిడిపి నాయకులు వేమన సతీష్, పోలి సుబ్బారెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

24 గంటల్లోగా ఫిర్యాదులను పరిష్కరించాలి

జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్



సమావేశంలో మాట్లాడుతున్న అభిషిక్త్ కిషోర్

ప్రజాశక్తి - రాయచోటి

జిల్లాలో ఓటర్లందరూ నిర్భయంగా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా తగిన వాతావరణం ఏర్పర చడం అధికారులందరి బాధ్యతనీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో అక్రమంగా తరలించే నగదు, మద్యం, గంజాయి, వస్తువులపై నిరంతర నిఘా ఉండాలని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలులో రెవెన్యూ, పోలీసు, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎక్సైజ్, ఇన్‌కం, కమర్షియల్ టాక్స్, ఎన్నికలకు సంబంధించిన వివిధ విభాగాల నోడల్ అధికారులు, ఎస్‌పి కృష్ణారావుతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో మోడల్ కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు రూ.5.74 కోట్ల విలువైన నగదు, సిల్వర్, మద్యం, గంజాయి తదితరాలు సీజ్ చేశామని తెలిపారు. సీజర్ మేనేజ్‌మెంట్‌లో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, 24 గంటల్లోగా అందిన ఫిర్యాదులను పరిష్కరించాలని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను క్షుణ్ణంగా అవగాహన చేసుకుని పారదర్శకంగా ఎన్నికల విధులను నిర్వహించాలని క్షేత్రస్థాయిలో తనిఖీలను ముమ్మరం చేయాలని, ఎఫ్‌ఎస్‌టి, ఎస్‌ఎస్‌టి, వివిటి, వివిడి, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు విస్తృతంగా పర్యటించాలన్నారు. నగదు వస్తువులను సీజ్ చేసేటప్పుడు నియమ నిబంధనలు పక్కాగా పాటించాలని చెప్పారు. ఎక్కడైనా అనధికారికంగా రూ. 50 వేల కంటే ఎక్కువ నగదును తరలిస్తున్నప్పుడు వారి వద్ద నగదుకు సంబంధించిన ఎటువంటి ఆధారాలు లేకపోతే సీజ్ చేసి జిల్లా గ్రీవెన్స్ కమిటీకి నివేదించాలన్నారు. ఆ నగదుకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలతో ఎవరిని సంప్రదించాలన్న విషయాన్ని కూడా సంబంధిత వ్యక్తులకు తగిన సమాచారంతోపాటు ఫోన్ నెంబర్లు కూడా ఇవ్వాలని సూచించారు. సీజ్ చేసుకున్న నగదు వస్తువులపై సంబంధితులు సమర్పించిన ఆధారాలను, పత్రాలను పరిశీలించి మార్గదర్శకాల మేరకు 24 గంటల్లోగా తగిన నిర్ణయం తీసుకొని పరిష్కరించాలని సూచించారు. రూ 10 లక్షల కంటే ఎక్కువ విలువైన నగదు లేదా వస్తువులను గుర్తిస్తే ఇఎస్ఎంఎస్ లో నమోదు చేసి వివరాలను ఆదాయపు పన్ను, కమర్షియల్ ట్యాక్స్ శాఖలకు పంపించాలని ఆదేశించారు. స్లమ్ ఏరియాలలో సమస్యాత్మక మద్యం షాపులను గుర్తించాలని, జిల్లాలోని మద్యం డిపోలు డిక్షనరీస్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు. ఎస్‌పి మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలు స్వేచ్ఛగా, శాంతి యుతంగా నిర్వహించేందుకు పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుంటునామని చెప్పారు. ఎన్నికల కోడ్ వచ్చిన పిదప ఇప్పటి వరకు 767 లైసెన్సుడ్ ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని వివరించారు. పోలీస్ శాఖ పరంగా 232 ప్రాంతాల్లోని 398 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద తగిన బందోబస్తు చర్యలు తీసుకున్నామని తెలిపారు. జిల్లాకు చేరుకున్న మూడు కేంద్ర కంపెనీ బలగాలతో అన్ని నియోజకవర్గాలలో ఇప్పటికే 104 ఫ్లాగ్ మార్చ్ చేశారన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, అడిషనల్ ఎస్‌పిరాజ్ కమల్, డిఆర్‌ఒ సత్యనారాయణరావు, ఇన్కమ్ టాక్స్, కమర్షియల్ టాక్స్, ఎక్సైజ్, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్, వివిధ నోడల్ అధికారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అభిషిక్త్ కిషోర్

వాలంటీర్లు ఎన్నికల ప్రచారంలో పాల్గొనరాదు

ప్రజాశక్తి - రాయచోటి

వాలంటీర్లు ఎన్నికల ప్రచారంలో పాల్గొనరాదని జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో సాధారణ ఎన్నికల నిర్వహణపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచార కార్యక్రమాలలో ప్రభుత్వ ఉద్యోగులు, వాలంటీర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొనరాదన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమాలు నిర్వహించుకోదలిచే రాజకీయ పార్టీల ప్రతినిధులు తప్పనిసరిగా కేంద్ర ఎన్నికల సంఘం నియమ నిబంధనలను పాటిస్తూ సంబంధిత రిటర్నింగ్ అధికారుల వద్ద అనుమతి పొందాలన్నారు. ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లను సంసిద్ధం చేశామని, జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా మోడల్ కోడ్ ఉల్లంఘన చర్యలపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టడం జరుగుతోందన్నారు. ఎక్కడైనా నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు ప్రత్యక్ష ఆధారాలతో ఫిర్యాదు చేస్తే వెంటనే విచారించి చర్యలు చేపడుతామని తెలిపారు. అనుమతి లేకుండా ప్రచార కార్యకలాపాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎంసిసి, ఫ్లయింగ్ స్క్వాడ్, వీడియో వ్యూయింగ్ టీం తదితర టీములు జిల్లా వ్యాప్తంగా పర్యవేక్షిస్తారన్నారు. ఓటర్ల జాబితాకు సంబంధించి ఫామ్స్ పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడూ పరిష్కరిస్తామని తెలిపారు. ఈనెల 18న గెజిటెడ్ నోటిఫికేషన్ విడుదల చేస్తారని, నోటిఫికేషన్ వచ్చిన వెంటనే నామినేషన్ల ప్రక్రియ పకడ్బందీగా ప్రారంభమవుతుందన్నారు. అభ్యర్థులు నామినేషన్ ఫారాలు సంబంధిత ఆర్‌ఒ దగ్గర్నుంచి పొందవచ్చునన్నారు .ఏ రోజు వచ్చిన నామినేషన్‌ల డీటెయిల్స్ అదే రోజు నోటీస్ బోర్డులో డిస్‌ప్లే చేస్తారన్నారు. ఎన్నికలు విజయవంతంగా పూర్తి చేసేందుకు ప్రజాప్రతినిధులు, ప్రజలు, ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డిఆర్‌ఒ సత్యనారాయణ, ఆర్‌డిఒలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

'టోఫెల్'తో విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందుతుంది

ప్రజాశక్తి -రాయచోటి : విద్యార్థులలో ఉన్న ఆంగ్లభాష నైపుణ్యాల వెల్లడికి టోఫెల్ పరీక్ష తోడ్పడుతుందని సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి అన్నారు. పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్, కమిషనర్ సురేష్ కుమార్ ఇచ్చిన ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం పాఠశాలలోని 6,7,8,9 తరగతుల విద్యార్థులకు వినడం, చదవడం, రాయడం, మాట్లాడడం వంటి నైపుణ్యాలపై జూనియర్ స్థాయి పరీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పరీక్ష నిర్వహణకు పాఠశాలలోని ఐఎఫ్‌పి ప్యానల్‌ను, ఎస్‌సిఇఆర్‌టి వారు జారీ చేసిన ప్రింటెడ్ ప్రశ్నాపత్రాలను, ఒఎంఆర్ షీట్లను ఉపయోగించామని చెప్పారు. మూల్యాంకనం అనంతరం ఈ పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు అమెరికాకులోని ప్రిన్స్‌టన్‌కు చెందిన ఎడ్యుకేషన్ టెస్టింగ్ సర్వీసెస్ నుంచి టోఫెల్ ప్రిపరేటరీ సర్టిఫికెట్లు ప్రదానం చేస్తారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో టోఫెల్ ప్రవేశపెట్టడం వల్ల వృత్తి పరంగా, విద్యాపరంగా ఎపి విద్యార్థులకు మంచి అవకాశాలు ఏర్పడతాయన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు దేవ ప్రసాద్ రెడ్డి, విజయ భాస్కర్, జోసెఫ్, జిల్లా సైన్స్ ఆఫీసర్ ఓబుల్‌రెడ్డి, ఉపాధ్యాయులు శంకరయ్య, రాచూరి సుజాత, పిఎం బాష, విద్యార్థులు పాల్గొన్నారు.

పందిర్లు వేశారు.. పూలు మరిచారు..!

ప్రజాశక్తి-వాల్మీకిపురం : వాల్మీకిపురం జరుగుతున్న శ్రీ పట్టాభిరాముడి బ్రహ్మోత్సవాలకు టిటిడి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఆలయ ప్రాంగణంలో వేసిన పందిర్లకు పూలు లేకపోవడంపై భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. శ్రీ పట్టాభిరామాలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో తూతూమంత్రంగా పూలు అలంకరించి చేతులు దులుపుకోవడంపై భక్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టర్‌కు ఆదాయాన్ని గడించేందుకే పూలు లేకపోయినా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు షికార్లు కొడుతున్నాయి. ఏటా నిర్వహించే బ్రహ్మోత్సవాల్లో పూలు, మామిడి తోరణాలు, అరటిచెట్లతో రామాలయం, ఆస్థాన మండపం, గుడి ముఖద్వారాలు అలంకరిస్తారు. ఈ ఏడాది కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో గుడి ప్రాంగణంలో తూతూమంత్రంగా పూల అలంకరణలు, మామిడి తోరణాలు, అరటిచెట్ల అలంకరణలు దర్శనమిస్తున్నాయి. దీంతో భక్తులు టిటిడి అధికారులు, కాంట్రాక్టర్‌పై తీవ్రంగా మండిపడుతున్నారు. చెదులు పట్టిన కట్టెలతో పందిర్లు వేయడం, పైగా పందిర్లకు పూలు లేకపోవడంతో భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా అలంకరణలు ఉన్నాయని భక్తులు మండిపడుతున్నారు. పూల ధరలు ఎక్కువగా ఉండడంతో డబ్బులు మిగిలించుకునేందుకే కాంట్రాక్టర్ పూలు వెయ్యడం లేదని, టిటిడి అధికారులు పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండడంపై ప్రజలు, భక్తులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా టిటిడి అధికారలు నిర్లక్ష్య దోరణి మాని ఆలయంలో పూలు, మామిడి తోరణాల అలంకరణలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.


పూల అలంకరణ లేని చలువ పందిర్లు



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ యువరాజ్

'మిట్స్' విద్యార్థులకు ఉత్తమ ప్రతిభ అవార్డు

ప్రజాశక్తి-మదనపల్లి

మిట్స్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ సైంటిఫిక్ సొసైటీచే నిర్వహించిన సమావేశంలో ప్రదర్శించిన పరిశోధన పత్ర పరిశోధనను వివరించినందుకు గాను బెస్ట్ పేర్మార్ అవార్డును అందుకున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ యువరాజ్ తెలిపారు. బి.టెక్ చివరి సంవత్సరం చదువుతున్న ఇంద్రజ, లిఖిత, జయంతి వర్చ్యువల్ ద్వారా ఏ మల్టీ-బ్యాండ్ సియర్‌పిన్స్‌కి ఆరోహెడ్ ఫ్రాక్టల్ యాంటెన్నా విత్ 3 సిఎస్ఆర్, 3 సిఎస్ఆర్‌పై వివరించినందుకు గాను ఈ అవార్డును అందుకున్నారన్నారు. గెలుపొందిన విద్యార్థులను కరెస్పాండెట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ రాజశేఖర్, తదితరులు అభినందనలు తెలియాజేశారు.

పకడ్బందీగా మొదటి ర్యాండమైజేషన్ పూర్తి

- జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్

ప్రజాశక్తి - రాయచోటి

పకడ్బందీగా ఇవిఎంలు, వివిప్యాట్స్‌ల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో సాధారణ ఎన్నికలు - 2024లో భాగంగా ఇవిఎంలు, వివిప్యాట్స్‌ల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఇవిఎంలు, వివిప్యాట్స్‌ల ర్యాండమైజేషన్ కోసం నూతన సాఫ్ట్ వేర్ ను రూపొందించారని తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో అత్యంత పారదర్శకతతో మొదటి ర్యాండమైజేషన్‌ను చేపట్టామన్నారు. ఇవిఎం, వివిప్యాట్స్ యంత్రాలు తరలించే వాహనాలకు జిపిఎస్ ట్రాకింగ్ తప్పనిసరిగా ఉంటుందని తెలిపారు. సెక్యూరిటీ ప్రోటోకాల్ ప్రకారం పటిష్ట పోలీస్ బందోబస్తుతో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు ఇవిఎం, వివిప్యాట్స్ యంత్రాలను తరలిస్తామని చెప్పారు. మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేశారని తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఒ సత్యనారాయణ, ఆర్‌డిఒలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ తప్పనిసరి

ప్రజాశక్తి-కడప అర్బన్

ప్రభుత్వ ఉద్యోగులకు ఉద్యోగ విరమణ తప్పనిసరని డిసిఒ మాధవి, వైఎస్ఆర్ క్రీడా పాఠశాల విశ్రాంత ప్రత్యేక అధికారి రామచంద్రారెడ్డి తెలియజేశారు. చిన్న చౌక్‌లోని గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సి.హెచ్.జ్యోతిర్మయి ఉగ్యోగ విరమణ కార్యక్రమాన్ని శుక్రవారం కడప నగరంలోని ఐఎంఒ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిసిఒ మాధవి, వైఎస్ఆర్ క్రీడా పాఠశాల విశ్రాంత ప్రత్యేక అధికారి రామచంద్రారెడ్డి పాల్గొని ఉపాధ్యాయులతో కలిసి జ్యోతిర్మయిని శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జ్యోతిర్మయి తెలుగు ఉపాధ్యాయురాలుగా బ్రహ్మంగారిమఠం, శ్రీకాళహస్తి, కడప, బద్వేల్, కమలాపురం తదితర ప్రాంతాలలో విధులు నిర్వహించి విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారని తెలిపారు. ఎందరో విద్యార్థులను గొప్ప ఉన్నత స్థానాలలో, పదవులలో నిలిపి ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన ఆదర్శమూర్తి జ్యోతిర్మయి అని కొనియాడారు. క్రమశిక్షణ, విలువలతో కూడిన ఆమె జీవితం నేటి తరాలకు ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఉపాధ్యాయురాలు నుండి ప్రిన్సిపల్ హోదాలో ఉద్యోగ విరమణ చెందడం అభినందనీయమన్నారు. తన శేషజీవితాన్ని ఆనందమయంగా గడపాలని వారు ఈ సందర్భంగా ఆకాక్షించారు. కార్యక్రమంలో సహెూపాధ్యాయులు, బంధుమిత్రులు, ఆమె పూర్వ విద్యార్థులు అంకయ్య, చంద్ర, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద బిజెపిని ఓడించాలి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రానున్న సార్వత్రిక ఎన్నికల ద్వారా దేశాన్ని, రాష్ట్రాన్ని కాపాడుకోవాలంటే బిజెపిని ఓడించాలని ఇండియా వేదిక నాయకులు పిలుపునిచ్చారు. రాజంపేట అసెంబ్లీ నుంచి సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ తరపున ఉమ్మడి అభ్యర్థి బుక్కే విశ్వనాథ్ నాయక్‌ను గెలిపించాలని శుక్రవారం సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం.శివరామకృష్ణ అధ్యక్షతన సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఇండియా వేదిక నాయకులు మాట్లాడుతూ పదేళ్ల కాలంలో మోడీ ప్రభుత్వం దేశాన్ని మత, కుల ఉన్మాద రాజకీయాలకు నిలయంగా మార్చిందని తెలిపారు. దేశాన్ని అప్పుల దేశంగా మార్చేశారన్నారు. దేశంలో పేదరికం, నిరుద్యోగం, అసంఘటిత కార్మికుల వేతనాలు, విద్య, ఆరోగ్యం ప్రయివేటీకరణ వంటివి దేశంలో ప్రబలంగా ఉన్నాయన్నారు. బిజెపిని ఇంటికి సాగనంపేందుకు ప్రతి ఒక్కరూ నిర్భయంగా బయటకు వచ్చి ఓటు వేయాలన్నారు. ఈ ఎన్నికలతో దేశాన్ని, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని అన్నారు. బిజెపి ప్రభుత్వ నియంతృత్వ పాలనలో పదేళ్ల క్రితం వరకు ఈ దేశ అప్పు కేవలం రూ.55 లక్షల కోట్లు అయితే మోడీ వచ్చిన ఈ పదేళ్లలో రూ.165 లక్షల కోట్లుగా మారిందని పేర్కొన్నారు. రాష్ట్రానికి అన్నిరకాలుగా అన్యాయం చేసిన బిజెపితో టిడిపి, జనసేన జత కట్టడం రాష్ట్రానికి అన్యాయం చేయడమేనన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న గుజ్జల ఈశ్వరయ్య

కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు చంద్రశేఖర్, సిపిఐ, సిపిఎం అన్నమయ్య జిల్లా కార్యదర్శులు పి.ఎల్ నరసింహులు, శ్రీనివాసులు, ఉమ్మడి జిల్లా నాయకులు పి.మహేష్, రామ మోహన్, చిట్వేలి రవికుమార్, సి.హెచ్.చంద్రశేఖర్, టి.రాధా కృష్ణ, కృష్ణప్ప, మనోహర్‌రెడ్డి, సాంబశివ, సిద్దిగల శ్రీనివాసులు, సుమిత్రమ్మ, జ్యోతి చిన్నయ్య, కోటేశ్వరరావు, రవికుమార్, ఎమ్మెస్ రాయుడు, విద్యార్థి, యువజన, రైతు, కార్మిక, వ్యవసాయ సంఘాల అన్ని మండల కార్యదర్శులు, గాలి చంద్ర, సలీం, వేణుగోపాల్‌రెడ్డి, డి.రాజశేఖర్, ప్రసాద్, ఆదినారాయణ, కట్టా యానాదయ్య, నరసయ్య, హరికృష్ణ, నాగేశ్వరరావు, నాగమ్మ, లక్ష్మీనారాయణ, సురేష్ లక్ష్మయ్య, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

ప్రజాశక్తి-ఒంటిమిట్ట

శ్రీకోదండరామస్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా నిర్వ హించారు. ఈ నెల 16వ తేదీ నుండి 26వ తేదీ వరకు శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మో త్సవాలు అంగరంగ వైభవంగా నిర్వ హించనున్న నేపథ్యంలో ముందుగా కోయిల్ ఆళ్వార్ నిర్వహిం చడం ఆనవాయితీ. ఉదయం సుప్ర భాతంతో స్వామి వారిని మేల్కొలిపి అర్చన నిర్వహించారు. అనంతరం 8 గంటల నుంచి 11.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరు మంజనం ఘనంగా నిర్వహించారు. గర్భాలయం, శ్రీ ఆంజనేయస్వామి, శ్రీగరుత్మంతుని సన్నిధి, ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పును నీటితో శుద్ధి చేశారు. 11.30 గంటల తరువాత స్వామి వారి దర్శనాన్ని భక్తులను అనుమతించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఇఒ నటేష్ బాబు, ఆలయ ప్రధాన అర్చకులు రాఘవ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



కోదండరామ స్వామి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ నిర్వహిస్తున్న అర్చకులు

వాహన సేవల వివరాలు..

ఈ నెల 16న సాయంత్రం అంకురార్పణ, 17న ఉదయం ధ్వజారోహణం (మీథున లగ్నం) సాయంత్రం శేష వాహనసేవ, 18న ఉదయం వేణుగానాలంకారం, సాయంత్రం హంస వాహన సేవ, 19న ఉదయం వటపత్రశాయి అలంకారం, సాయంత్రం సింహ వాహన సేవ, 20న ఉదయం నవనీత కృష్ణాలంకారం, సాయంత్రం హనుమత్సేవ, 21న ఉదయం మోహినీ అలంకారం, సాయంత్రం గరుడసేవ, 22న ఉదయం శివధనుర్భం గాలంకారం, సాయంత్రం కళ్యాణోత్సవం, గజడ వాహన సేవ, 23న ఉదయం రథోత్సవం, 24న ఉదయం కాళీయమర్ధనా లంకారం, సాయంత్రం అశ్వవాహన సేవ, 25న ఉదయం చక్రస్నానం, సాయంత్రం ధ్వజావరోహణం. 26న సాయంత్రం పుష్పయాగం కార్యక్రమాలుంటాయి.

కనులపండువగా ధ్వజారోహణం



బ్రహ్మోత్సవాలకు ధ్వజారోహణం గావిస్తున్న వేదపండితులు

ప్రజాశక్తి-వాల్మీకిపురం

వాల్మీకిక్షేత్రం శ్రీ పట్టాభిరాముడి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ధ్వజారోహణంతో శ్రీక్రోధి నామ సాలకట్ల బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం ఆరు నుంచి ఏడు గంటల మధ్య వృక్షభ లగ్నంలో ధ్వజారోహణ ఘట్టాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఇందులో గరుత్మంతుని చిత్రంతో కూడిన ధ్వజపటానికి టిటిడి వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితుల మంత్రో చ్చారణలు, భక్తుల గోవింద నామస్మరణల మధ్య సకల దేవతలను ఆహ్వానిస్తూ గరుడ పటాన్ని ఎగురవేశారు. నాగదోషం, సంతాన ప్రాప్తి కోసం మహిళలకు కొడి ప్రసాదం

గజవాహనంపై ప్రతాపరాముడు విహారం

పంపిణీ చేశారు. అంతకుముందు వేకువజామున సుప్ర భాతసేవతో స్వామివారిని మేల్కొలిపి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం, అలంకరణ, తోమాలసేవ, యాగశాల వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం ప్రత్యేకంగా అలంక రించిన సీతాలక్ష్మణ సమేత పట్టాభిరామస్వామి ఉత్సవ మూర్తులకు ఉయ్యాల మండపంలో ఊంజల్‌సేవ నిర్వహించారు. ధ్వజారోహణంతో సకల దేవతలు, అష్టదిక్పాలకులను బ్రహ్మో త్సవాలకు ఆహ్వానించినట్లు అర్చకులు తెలిపారు. కార్యక్రమంలో టిటిడి డిప్యూటీ ఇఒ వరలక్ష్మి, సూపరింటెండెంట్ వెంకటస్వామి, ఆలయ అధికారి కృష్ణమూర్తి, సిబ్బంది నాగరాజ పాల్గొన్నారు.

గజవాహనంపై ఊరేగిన ప్రతాపరాముడు : బ్రహ్మోత్సవాల్లో భాగంగా తొలిరోజు శ్రీ పట్టాభిరాముడు రాత్రి 8 గంటల నుండి 10 గంటల వరకు గజవాహనంపై తిరుమాఢ వీధుల్లో విహరించారు. వాహనం ఎదుట మహిళలు పిండిదీపాలతో స్వాగతం పలికారు. కోలాటాలు, చెక్కభజనలు, మంగళవాయిద్యాల నడుమ శ్రీ పట్టాభిరాముడు గజవాహనంపై విహరించగా.. భక్తులు అడుగడుగునా కొబ్బరికాయలు కొడుతూ, కర్పూర హారతులతో స్వామిని సేవించుకున్నారు.

బ్రహ్మోత్సవాల్లో నేడు : బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం స్వామివారు ముత్యపుపందిరి వాహనం, సాయంత్రం ఊంజల్‌సేవ, రాత్రి హనుమంత వాహనంపై విహరిస్తారు.

అంకితభావంతో విధులు అభినందనీయం : ఎస్‌పి

ప్రజాశక్తి - కడప అర్బన్

పోలీసు సిబ్బంది అప్రమత్తతో, అంకితభావంతో విధులు నిర్వహించడం అభినందనీయమని ఎస్‌పి సిద్ధార్థ్‌కౌశల్ పేర్కొన్నారు. పోలీస్ సిబ్బందిని ప్రోత్సహించే క్రమంలో ఎస్‌పి అత్యుత్తమ పనితీరు కనబరచిన వారికి 'వీక్లీ బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డు'ను అందజేస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఎఆర్‌విభాగం నుంచి ఒకరు, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో నుంచి ఇద్దరిని ఎంపిక చేసి నగదు రివార్డు, ప్రశంసా పత్రం అందచేసి ప్రత్యేకంగా అభినందించారు. ఎన్నికల నేపథ్యంలో తాళ్ల ప్రొద్దుటూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని సుగుమంచిపల్లి చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీల్లో ఓ వ్యక్తి ఎలాంటి బిల్లులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న రూ. 9.5 లక్షల నగదు స్వాధీనం చేసుకోవడంలో కీలక పాత్ర పోషించిన కానిస్టేబుల్ టి. దస్తగిరి (హెచ్.సి 224)ని, యాంటి-రయట్ డ్రిల్‌ను సిబ్బందికి తర్ఫీదు ఇవ్వడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఎఆర్ హెడ్ కానిస్టేబుల్ షేక్ ఖలందర్ (ఎఆర్ హెచ్‌సి 2465)ను, ఇటీవల బద్వేలులో అక్రమంగా తరలిస్తున్న 177 ఫుల్ బాటిళ్ల డిఫెన్స్ మద్యాన్ని స్వాధీనం చేసుకోవడంలో ఇంటెలిజెన్స్ వింగ్ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో హెడ్ కానిస్టేబుల్ వి. ఓబుల్ రెడ్డి, కానిస్టేబుల్ ఎస్. చంద్ర శేఖర్ రెడ్డిని ప్రత్యేక అభినందించారు. స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరోలో విధులు నిర్వర్తిస్తూ అక్రమ మద్యాన్ని తరలిస్తున్న నిందితులతో పాటు భారీగా మద్యం స్వాధీనం చేసుకోవడం అభినందనీయమన్నారు. ప్రశంసా పత్రం, నగదు రివార్డు అందచేశారు. 'వీక్లీ బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డు' అందుకున్న సిబ్బంది మున్ముందు ఇదే స్ఫూర్తితో విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు.

16న 4వ తరగతి విద్యార్థులకు పరీక్ష : డిఇఒ

ప్రజాశక్తి - కడప అర్బన్

విద్యార్థులు చదవడం, రాయడం ప్రమాణాలను గుర్తించేందుకు 4వ తరగతి విద్యార్థులకు ఈ నెల 16న స్టేట్ లర్నింగ్ అచీవ్‌మెంట్ సర్వే పరీక్ష నిర్వహిస్తున్నట్లు డిఇఒ అనురాధ చెప్పారు. శుక్రవారం నగరంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల జయనగర్ కాలనీలో డిసిఇబి కార్యదర్శి శంకరయ్య, సమగ్ర శిక్ష అకాడమిక్ మానిటరింగ్ అధికారి ధనలక్ష్మి ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారులకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ ఎస్‌ఎల్‌ఎ-ఎస్ పరీక్షను సిఆర్‌ఎంటి ద్వారా సమీప మండలాలలో పరీక్షలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రశ్న పత్రాల ఒఎంఆర్ షీట్లు మండల కార్యాలయాలకు చేరాయని తెలిపారు. శిక్షణకు హాజరైన వారికి రీసోర్స్ పర్సన్స్ కరీముల్లా, జగదీష్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాగ్యవతలి, సమగ్ర శిక్ష, జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

టిడిపి కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి - కడప అర్బన్ : కడప నియోజకవర్గం 47వ డివిజన్‌లో 21వ బూత్‌లో టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు, కడప పార్లమెంటు అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి మాధవి అదేశాల మేరకు డివిజన్ ఇన్‌ఛార్జి కొండ్రెడ్డి జనార్దన్‌రెడ్డి, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి కోయిల కుంట్ల శ్రీనివాసులు సూపర్ సిక్స్ కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నిమ్మకాయల వెంకటరామిరెడ్డి, శ్రీధర్ బాబు పాల్గొన్నారు.